

 

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం 27 అక్టోబర్ 2025

## క్యాన్సర్ పై అవగాహన కోసం
# కలిసి నడుద్దాం



**-ముందస్తు గుర్తింపు ప్రాణాలను కాపాడుతుంది**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, ఖమ్మం (ఆరోగ్య హాస్పిటల్ ప్రాంగణంలో) ఆధ్వర్యంలో ఆదివారం క్యాన్సర్ పై అవగాహన నడక నిర్వహించారు. ఉదయం 6:00 గంటలకు ఎన్‌టీఆర్ విగ్రహం, లక్కారం ట్యాంక్ బండ్ నుండి ప్రారంభమై 3 కిలోమీటర్ల మేర కొనసాగిన నడక ఐటీ హబ్ వరకు వెళ్లి తిరిగి ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద ముగిసింది.ముందస్తు పరీక్షలు, స్క్రీనింగ్, క్యాన్సర్ తొలిదశ లో గుర్తింపు ప్రాముఖ్యతలను వివరిస్తూ ప్రజలలో అవగాహనా పెంచడమే ముఖ్య ఉద్దేశంగా ఈ వాక్ ను నిర్వహించామని జెమ్ కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సీనియర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కె సుధాకర్ పేర్కొన్నారు. ముఖ్యంగా అక్టోబర్ నెల బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన నెల కావడం, ప్రత్యేకంగా మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన పెంపొందిస్తూ అన్ని రకాల క్యాన్సర్‌లపై అవగాహన అవసరమని కూడా ఆయన గుర్తుచేశారు. ఖమ్మం పరిసర ప్రాం తాల్లో, అవగాహన లోపం వైద్యులను సమయానికి సంప్రదించకపోవడం వలన చాలామంది క్యాన్సర్‌తో బాధపడుతున్నారని, పూర్వంలో క్యాన్సర్‌ను ప్రాణాంతక వ్యాధిగా భావించేవారని, కానీ నేటి ఆధునిక వైద్యరంగ పురోగతితో కాన్సర్ ను ముందుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయగలుగుతున్నామని డాక్టర్ సుధాకర్ వివరించారు.జెమ్ కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ నుక్కసాని సుబ్బారావు, సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ వి మారుతి శంకర్ రెడ్డి, సర్జికల్ ఆంకాలజిస్ట్





2లో...

## లయన్స్ క్లబ్బుల మెంబర్షిప్ టాస్క్ ఫోర్స్ ఇన్చార్జిగా ఉండ్రు శ్యాంబాబు

3లో...



## రేవంత్ రెడ్డి పాలన అస్తవ్యస్తం

-మంత్రుల మీద నియంత్రణ కోల్పోయిన ప్రభుత్వం
-ఖమ్మంలో కాంగ్రెస్ దాడుల సంస్కృతికి నాంది
-హామీల అమలుపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి
- మేం ఓట్లు చోరీ చేస్తే కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రాదు
- మీడియా సమావేశంలో బిజెపి జాతీయ నాయకులు కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలకు కో ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఫైర్

4లో...



## ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకొని స్థిరపడండి..

-యువతకు ఎంపీ రఘురాం రెడ్డి పిలుపు
-సత్తుపల్లిలో సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ప్రారంభించిన రామసహాయం
-ఎమ్మెల్యే రాగమయితో కలిసి అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత





2లో...

**సత్తుపల్లి:సూర్య మేజర్ న్యూస్**
నిరుద్యోగ అభ్యర్థులు ప్రభుత్వ ప్రోత్సాహంతో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొని, స్థిరపడాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సత్తుపల్లిలోని

## కాంగ్రెస్‌కు ఓటు..
## అసెంబ్లీలో రౌడీ లకు చోటు





2లో...

# క్యాన్సర్ పై అవగాహన కోసం కలిసి నడుద్దాం



మొదటిపేజీ తరువాయి

డాక్టర్ కె మోహన్ రెడ్డి, సీనియర్ న్యూక్లియర్ మెడిసిన్ డాక్టర్ సుబ్రమణియం ఎన్, అంకోప్యాథల జిస్ట్ డాక్టర్ అమృత జి లు వాక్ లో పాల్గొని మాట్లాడుతూ... అవగాహన లేమితో ఇప్పటికీ చాలామంది రోగులు మూడో లేదా నాలుగో దశలో మాత్రమే ఆసుపత్రులకు వస్తున్నారు , దీనితో చికిత్స కష్టతరమవుతుంది. ఇకపై ఈ పరిస్థితి మారాల్సిన అవసరం ఉందని గుర్తించి, ఖమ్మం మరియు పరిసర జిల్లాల్లో క్యాన్సర్ చికిత్స కోసం ప్రత్యేక ఆసుపత్రి లేకపోవడంతో, రోగులు ఇప్పటివరకు హైదరాబాద్ లేదా విజయ వాడకు వెళ్లి చికిత్స పొందాల్సి రావడాన్ని దృష్టి లో పెట్టుకొని, జెమ్‌కేర్ సంస్థ , జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ను ఖమ్మంలో స్థాపించమని, ఇందులో అన్ని రకాల క్యాన్సర్ పరీక్షలు, చికిత్సలు అందించే సమగ్ర కేంద్రంగా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రతి మహిళ 20 ఏళ్ల వయసు నుండి బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలు గురించి తెలుసుకొని, ఇంట్లోనే స్వీయ పరిశీలన (Self Examination) చేసుకోవడం అలవాటు చేసుకోవాలని వైద్యులు సూచించారు . అంతే కాకుండా కాలేజీలో ఈ విషయంపై మహిళా విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే ఎంతో మందిని బ్రెస్ట్ కాన్సర్ బారినుండి కాపాడవచ్చని అన్నారు .తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా 4%ఐ% ట్రూ బీమ్ థెరపీ మెషిన్ ను జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, ఖమ్మం ఖమ్మం (ఆరోగ్య హాస్పిటల్ ప్రాంగణంలో) అంద బాటులోకి తెచ్చింది, ఇది ప్రపంచ స్థాయిలో అత్యాధునిక రేడియేషన్ ట్రీట్ మెంట్ టెక్నాలజీలలో ఒకటిగా నిలుస్తుందని, అదేవిధంగా అధునాతన %జాజు–జు% స్కాన్ ద్వారా ఖచ్చితమైన నిర్ధారణ తో , వైద్యులు ఖచ్చితత్వం తో చికిత్సను అందించగలుగుతారని డాక్టర్ సుధాకర్ కె అన్నారు. జెమ్ కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ అను భవజ్ఞులైన ఆంకాలజిస్టులు, రేడియేషన్ నిపుణులు, వైద్య సిబ్బందితో అధునాతన క్యాన్సర్ సేవలు అందించడంలో ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. మరిన్ని వివరాలకు -సాయి - 96765 87770

# ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకొని స్థిరపడండి..

మొదటిపేజీ తరువాయి

రాణి ఫంక్షన్ హాల్ లో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో కలిసి.. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మొత్తం 66 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు హాజరై.. 13,000 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా.. ఎంపీ రఘురాం రెడ్డి స్వయంగా.. ఆ ప్రక్రియను పరిశీలించి.. ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. పెరుగుతున్న జనాభాతో ఉద్యోగ పోటీ విపరీతంగా పెరిగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ మేళాల ద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. జాబ్ నోటిఫికేషన్లతో ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. ప్రఖ్యాత ప్రైవేట్ కంపెనీల ద్వారా కూడా నిరుద్యోగ సమస్య లేకుండా చూస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ ద్వారా ఉభయ జిల్లాల్లో అర్హులందరికీ జాబ్ లు వచ్చేలా చూస్తామన్నారు. తద్వారా.. నిరుద్యోగ అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు ఊరట లభిస్తుందని అన్నారు. జాబ్ మేళా నిర్వహించిన సింగరేణి సంస్థ, పూర్తి సహకారం అందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయిలను ఎంపీ రఘురాం రెడ్డి అభినందించారు.

ఈ కార్యక్రమంలో..: సింగరేణి డైరెక్టర్ తిరుమలరావు, జీఎం షాలేం రాజు, పీఓలు ప్రహ్లాద్, నరసింహారావు, మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు ఓటు..అసెంబ్లీలో రౌడీ లకు చోటు

-బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓటువెయ్యండి
-జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పువ్వాడ
-అజయ్,బిఆర్ఎస్ సీనియర్ నేత గుండాల కృష్ణ







ఖమ్మం (సూర్య బ్యూరో):

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే రౌడీ లను అసెంబ్లీ కి పంపినట్లవుతుందని, రౌడీ లు ప్రజలను పీడించడం తప్ప వారికి మంచి చేయరని మాజీ మంత్రి పువ్వాడ అజయ్, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల లో పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం నియోజక వర్గం లోని పలు డివిజన్లలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు.ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని ప్రకటించి అధికారంలోకి రాగానే ఆ పథకాలను విస్మరించిందని ఆరోపించారు.మహిళకు 2500,పెంక్షన్ 4000,తులం బంగారం ఇస్తామని మభ్యపెట్టిందని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి వారికి సైతం మొండి చేయి చూపించిదనీ విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన పథకాలు మాగంటి గోపినాథ్ గారు చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్..

-మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి..మాజీ మంత్రి పువ్వాడ..





ఖమ్మం (సూర్య బ్యూరో):

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు.వారితో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ,మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. యూసఫ్ గూడా డివిజన్ కృష్ణ నగర్ మరియు ఎల్.ఎన్ నగర్ నందు ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీకి ఓటేసి ప్రజలు మోసపోయారని అన్నారు. మహిళకు 2500,పెంక్షన్ 4000,తులం బంగారం ఇస్తామని మభ్యపెట్టిందని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి వారికి సైతం మొండి చేయి చూపించిదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన పథకాలు మాగంటి గోపినాథ్ చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ కు ఓటేస్తే రౌడీలు పెత్తనం చెలాయిస్తారని ప్రజలు ఆ తప్పు చేయవద్దని మాగంటి సునీత గోపీనాథ్ ని గెలిపించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని గోపీనాథ్ రుణం తీర్చుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ అభ్యర్థి సునీత ఘన విజయం కోసం విస్తృత ప్రచారం





ఖమ్మం (సూర్య బ్యూరో):

మైనారిటీల సంక్షేమం, సముద్ధరణ, భద్రత కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు విశేష ప్రాధాన్యత ఇచ్చారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ అన్ని ధర్మాలను సమదృష్టితో చూశారని, క్రిస్టియన్, ముస్లిం,సిక్కు తదితర మైనారిటీ వర్గాలు సుఖ సంతోషాలతో జీవించారన్నారు.యూసఫ్ గూడ డివిజన్ లక్ష్మీనరసింహ నగర్, కృష్ణానగర్ తదితర చోట్ల ఎంపీ రవిచంద్ర ఆదివారం ప్రార్థనల సందర్భంగా క్రిస్టియన్ ప్రముఖులతో సమావేశమై బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు సంపూర్ణ మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు.ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,కేసీఆర్ హయాంలో ప్రతి ఏటా క్రిస్మస్ వేడుకలను అధికారంగా నిర్వహించడం జరిగిందని,పేద వర్గాల వారికి చీరలు, దుస్తులను బహుమతిగా అందించిన విషయాన్ని గుర్తు చేశారు.క్రిస్టియన్లను ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక గురుకులాలను ప్రారంభించడమే కాక 20లక్షల చొప్పున ఓవర్సీస్ స్కాలర్ షిప్పులు అందించారని ఎంపీ రవిచంద్ర వివరించారు.అలాగే, ఎంపీ రవిచంద్ర పలు అపార్ట్ మెంట్లు,ఇళ్లకు వెళ్లి బీఆర్ఎస్ కారు గుర్తుకే ఓటేసి ఘన విజయం చేకూర్చాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# ఈనెల 28 న మధిర పట్టణంలో రూ. 28 కోట్లతో విద్యుత్ అండర్ కేబుల్ పనులకు శంకుస్థాపన

**-నియోజకవర్గం వ్యాప్తంగా రూ. 43 కోట్లతో వివిధ విద్యుత్ శాఖ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న డిప్యూటీ సి.యం మల్లు భట్టి విక్రమార్క**

**- పత్రికా ప్రకటనలో తెలియజేసిన విద్యుత్ శాఖ వైరా డీఈ బండి శ్రీనివాసరావు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదగా ఈ నెల 28వ తేదీ న మధిర నియోజక వర్గంలో ఎర్రుపాలెం, మధిర, బోనకల్ మండలాలలో రూ. 43 కోట్లతో వివిధ విద్యుత్ శాఖ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు విద్యుత్ శాఖ వైరా డివిజన్ డి.ఈ బండి శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 28న ఉదయం11 గంటలకు ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామం లో రూ. 3 కోట్ల తో ఏర్పాటు చేయనున్న నూతన సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన,అనంతరం మధిర పట్టణంలో రూ. 28 కోట్ల రూపాయల వ్యయంతో విద్యుత్ అండర్ కేబుల్ పనులకు మరియు మడుపల్లి లో మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, అదే రోజు సాయంత్రం 4 గం.లకు బోనకల్లు మండలం బ్రాహ్మణపల్లి, లక్ష్మీపురం, చిరునోముల గ్రామాలలో సుమారు 9 కోట్ల తో నిర్మాణం చేపట్టే మూడు సబ్ స్టేషన్లకు చిరునోముల వద్ద శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎన్పీడీసీఎల్ సిఎండి శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి , జిల్లా విద్యుత్ శాఖ అధికారులు హాజరు కానున్నారని డీఈ శ్రీనివాసరావు తెలిపారు.

---

# ఎల్ఐసి ఏఓఐ జోనల్ మహాసభలను జయప్రదం చేయండి

**-సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు**




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

నవంబర్ 8 ,9 వ తేదీలలో ఖమ్మం నగరంలో జరగనున్న ఎల్ఐసి ఏఓఐ యూనియన్ సౌత్ సెంట్రల్ జోన్ మహాసభలను జయప్రదం చేయడంలో ఏజెంట్ మిత్రులు ఉద్యోగులు పాలసీదారులు తమ వంతు కృషి చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణ వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మహాసభలను పురస్కరించుకొని ఈరోజు మొగిలిచర్ల.భద్రయ్య అధ్యక్షతన నగర కేంద్రంలోని మంచి కంటి ఫంక్షన్ హాల్ లో ఎల్ఐసి ఏవోఐ ఖమ్మం బ్రాంచ్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కళ్యాణ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ ప్రీమియం మీద కేంద్ర ప్రభుత్వం గతంలో జీఎస్టి వేయగా ఎల్ఐసి ఏవో ఐ అనేక రూపాలలో పోరాటాలు చేసిందని దీని ఫలితంగానే జీఎస్టీ తగ్గింపు అనే ఆలోచన కాకుండా పూర్తిగా ఎత్తివేయడం జరిగిందని దీనిలో ఎల్ఐసి ఏవో ఐ ముఖ్య పాత్ర పోషించిందని తెలిపారు. ఎల్ఐసి కస్టమర్ల ఉన్నతి కోసం అలాగే ఎల్ఐసి ఏజెంట్ యొక్క గ్రూప్ ఇన్సూరెన్స్ మరియు మెడిక్లెం పెంపు కోసం పోరాడి సాధించిందని తెలిపారు. సిఐటియు కి అనుబంధంగా వున్న ఎల్ఐసి ఏఓఐ అభ్యున్నతి కోసం అండగా ఉంటామని అన్నారు. అనంతరం మహాసభలను పురస్కరించుకొని ఖమ్మం పట్టణంలో చేస్తున్న అలంకరణ కార్యక్రమంలో పాల్గొని అనేక సూచనలు చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు దొంగల తిరుపతిరావు, ఎల్ఐసి ఏఓఐ ఖమ్మం బ్రాంచ్ కార్యదర్శి పి. వెంకటరమణ, గంగనబోయిన ఎర్రయ్య, వజ్జ .మల్లికార్జున్, మందపల్లి సురేష్ ,బొడ్డు శ్రీనివాసరావు, కె.వి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెంలో ఒక్కటైన రెండు ప్రెస్ క్లబ్‌లు

**-సమిష్టిగా ముందుకు వెళ్తాం ప్రెస్ క్లబ్ చైర్మన్ సత్యనారాయణ వెల్లడి**

**-విలేకరులకు ప్రభుత్వ పథకాలు అందించాలని డిమాండ్**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండలంలోని రెండు ప్రెస్ క్లబ్ లు ఒకటయ్యాయి.

పత్రిక విలేకరుల మధ్య ఎలాంటి విభేదాలు లేకుండా సమిష్టిగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ..సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తిరుమలాయపాలెం మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా 137-2025 ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ వెల్లడించారు.ఆదివారం తిరుమలాయపాలెం మండలకేంద్రంలోని, ప్రధానకార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రెండు ప్రెస్ క్లబ్ ల సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు అంశాలు చర్చించి, నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం నవిల బాబు,బోడపట్ల సతీశ్, పోలెపొంగు వెంకన్న కమిటి సభ్యుల ప్రెస్ క్లబ్ ను, సత్యనారాయణ, శ్రీనివాసరావు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ లో విలీనం చేశారు.వారికి శాలువతో సత్కరించి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ..అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం అక్రిడిటేషన్ కార్డులు అందించాలని కోరారు.ఎన్నో ఏళ్లుగా ప్రజలకు-ప్రభుత్వాలకు విలేకరులు వారధిగా పనిచేస్తూ..అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి 50 ఏళ్లు పైబడిన విలేకరులకు పెన్షన్లు అందించాలని, అర్హులైన ప్రతి యొక్క విలేఖరికి సంక్షేమ పథకాలతో పాటు,హెల్త్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఉపాధ్యక్షులు పోలెపొంగు నాగరాజు,గోవింద సురేష్, సహాయ కార్యదర్శి గాదరి బాబు,యడవల్లి నాగరాజు, సభ్యులు ప్రవీణ్ కుమార్, కామల్ల వీరయ్య శ్రీశైలం,ఎలిమల్ల శ్రీను,బి. రాజేశ్,కొండ ఉపేందర్,గాదరి వెంకన్న, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాల దీక్ష చాలా పవిత్రం..అజ్మీర వీరన్న

**హిందూ ధర్మానికి అనుకూలమైన అయ్యప్ప దీక్ష.**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి అక్టోబర్26) సింగరేణి మండలంలోని బిక్య తండ గ్రామంలో అయ్యప్ప భక్తులు మాలలు ధరించడం,దీక్ష ఎంతో పవిత్రమైనదని,ఈ దీక్ష కాలంలో తప్పనిసరిగా ఒక యోగి వలే 41 రోజులు అయ్యప్ప స్వాములు ఉంటారని గిరిజన నాయకులు అజ్మీరా వీరన్న అన్నారు. ఆదివారం అప్పాయిగూడెం పరిధిలో బీఖ్య తండా గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవస్థానం నందు వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు, గురు స్వాములు భూక్యా రాజేష్ , వాంకుడోత్ చందర్ ఆధ్వర్యంలో సుమారు 35 మంది స్వాములు మాల ధరించి పీఠాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ 41 రోజులపాటు కఠోర దీక్షతో కూడిన అయ్యప్ప మాల ధరించడం ఎంతో పుణ్యమని పేర్కొన్నారు.ఈ దీక్ష సమయంలో నిత్యం అయ్యప్ప స్వామి చింతనలో ఉంటూ.. శరణం అయ్యప్ప అని పటించడం ద్వారా ఎంతో పుణ్యం వస్తుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలన్నారు.

# లయన్స్ క్లబ్బుల మెంబర్షిప్ టాస్క్ ఫోర్స్ ఇన్చార్జిగా ఉండ్రు శ్యాంబాబు




**వైరా సూర్య ఆర్ సిః**

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 320E రీజియన్ VI లో 1.5 మిషన్ లో భాగంగా సభ్యత్వ నమోదు 15 క్లబ్బుల్లో పెంచేలా టాస్కోఫర్స్ ఇన్చార్జిగా శ్యాం బాబు నియమితులయ్యారు ఆదివారం ఖమ్మం లో జరిగిన జిల్లా 320 ఈ రెండో వ క్యాబినెట్ మీటింగ్ లో జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల శ్యాం బాబు ను నియమించారు విధి విధానాలను వివరించారు రీజియన్ సిక్స్ క్లబ్బుల్లో ఉన్న సభ్యత నమోదు పరిశీలించుట అదే విధంగా సభ్యతాలు పెంచుట క్లబ్బుల కార్యకలాపాలను విధిగా పరిశీలిస్తూ తగిన సూచనలు సలహాలను అందిస్తూ క్లబ్బు ల బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా గవర్నర్ తెలిపారు జిల్లా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ మూడుసార్లు పీఎంజేఎఫ్ అందించిన నందు గాను డబల్ పిన్నును సర్టిఫికెట్ను అందించారు రెండుసార్లు పి ఎం జె ఎఫ్ అందించిన లగడపాటి ప్రభాకర్ రావుకు పిన్ ను సర్టిఫికెట్ను గైడింగ్ లయన్ కోర్సు పూర్తి చేసిన రీజియన్ చైర్మన్ చలువాది నగేష్ కుమార్ కు రీజియన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేంద్రరావుకు సర్టిఫికెట్స్ జిల్లా గవర్నర్ మదనమోన్ రేపాల అందించారు.

ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు రీజిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్, పలు క్లబ్బుల సభ్యులు పాల్గొనగా పి ఎం జె ఎఫ్ మూడుసార్లు అందించిన డాక్టర్ కాపా మురళీకృష్ణ ను రెండు సార్లు పీఎంజే అందించిన లగడపాటి ప్రభాకర్ ఇంటర్నేషనల్ పిన్ సర్టిఫికెట్ అందుకున్నందుకు గాను జిల్లా క్యాబినెట్ అభినందనలు తెలియజేసింది అదేవిధంగారీజియన్ సిక్స్ టాస్క్ ఫోర్స్ మెంబర్ గా నియమితులైన శ్యాంబాబును పలువురు అభినందనలు తెలిపారు క్లబ్ అధ్యక్ష కార్య దర్శులు వై బుచ్చి రామారావుచెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ లయన్స్ క్లబ్ జిల్లా కమిటీ సభ్యులు క్లబ్ సభ్యులు అభినందనలు తెలియజేశారు

సూర్య
www.suryaa.com

సోమవారం 27 అక్టోబర్ 2025

# రేవంత్ రెడ్డి పాలన అస్తవ్యస్తం





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న అస్తవ్యస్త పాలనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే స్వస్తి చెప్పాలని బిజెపి జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో హితవు పలికారు. మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇకనైనా కళ్లు తెరిచి, రాష్ట్ర ప్రజల 'గోస'పై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం నాడు ఖమ్మంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ పాలకుల తీరుపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పరిపాలన మంత్రాలను అదుపులో ఉంచుకోవాలని, ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు కేవలం కాంట్రాక్టు పనుల కోసమే పదవులు అనుభవిస్తున్నారని, ప్రజలను పట్టించుకోవడం లేదని సుధాకర్ రెడ్డి ఆరోపించారు. మంత్రులు అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. కోర్టుల ఆదేశాలను సైతం లెక్కచేయకుండా రేవంత్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందని, ముఖ్యమంత్రికి మంత్రులపై అజమాయిషీ లేకపోవడం వారి పాలన తీరుకు నిదర్శనమని దుయ్యబట్టారు. సత్తుపల్లి పట్టణంలో బీసీ బంద్ సందర్భంగా బిజెపి కార్యకర్తలపై కాంగ్రెస్ గూండాలు దాడులకు పాల్పడి ప్రశాంత వాతావరణాన్ని అల్లకల్లోలం సృష్టించారని ఆయన ఆరోపించారు. ఈ దాడిలో గాయపడిన సత్తుపల్లి మండల అధ్యక్షులు బానోతు విజయ్ ప్రస్తుతం ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. పోలీసులు దోషులపై కేసులు నమోదు చేయకుండా, కక్షపూరితంగా బిజెపి నాయకులపైనే కేసులు పెట్టడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చే ముందు ప్రజల్ని మభ్యపెట్టిన ఆరు గ్యారంటీల అమలు విషయంపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని చెబుతూ, అప్పులు చేస్తూ రాష్ట్ర ప్రజలను ఇబ్బంది పెడుతున్న సందర్భాలు నిత్యం చూస్తూనే ఉన్నామని అన్నారు. అలాగే, గత పదేళ్ల పనులకు పైసా కూడా మంజూరు చేయని రాష్ట్ర ప్రభుత్వం, కేవలం 10 నెలల కాలంలో చేసిన పనులకు మాత్రం వెంటనే బిల్లులు మంజూరు చేయడం ఆశ్చర్యకరంగా ఉందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న 'ఓట్ చోరీ' ఆరోపణలను సుధాకర్ రెడ్డి తోసిపుచ్చారు. తాము ఓట్ చోరీ చేసి ఉంటే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది కాదని, బిజెపి అంటే నిబద్ధత అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో నిర్మాణంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం కేంద్రం రూ. 4,600 కోట్లు, నాగ్‌పూర్-అమరావతి జాతీయ రహదారి కోసం రూ. 26 వేల కోట్లు కేటాయించిందని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా ఏమీ లేనప్పటికీ, స్థానిక నాయకులు ఆ నిధులు తమవే అని చెప్పుకోవడం అజ్ఞానం అన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కూడా ప్రస్తావించారు. జిల్లాలో రహదారుల పరిస్థితి దారుణంగా ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు పూర్తిగా పాడయ్యాయని చెప్పారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో సరైన వైద్యం, మందులు లేకపోవడం, మున్నేరు రిటైనింగ్ వాల్ బాధితులకు పరిహారం అందకపోవడం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అవకతవకలు, ఇసుక అక్రమ రవాణా, పంట నష్టపరిహారం, వరి బోనస్ బకాయిలు వంటి అనేక సమస్యలను ఆయన వివరించారు. సంక్షేమ హాస్టల్స్‌లో పారిశుద్ధ్యం లోపించడం, ప్రభుత్వ హామీలైన రేషన్ కార్డులు, నిరుద్యోగ భృతి అమలు కాకపోవడ ంపైనా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైరా కు చెందిన టీజేఏసీ వైరా మండల అధ్యక్షులు షేక్ పాషా బిజెపి పార్టీలో చేరగా పొంగులేటి సుధాకర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు .అంతకుముందు సుధాకర్ రెడ్డి నగరంలోని శ్రీ రక్ష హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బానోతు విజయని పరామర్శించారు, తర్వాత 57వ డివిజన్లోని కనమర్లపూడి ఉపేందర్ ఇంటి వద్ద మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవ రావు, నాయకులు ఈవి రమేష్, నున్న రవికుమార్, దొంగల సత్యనారాయణ, రంగా కిరణ్గుత్తా వెంకటేశ్వరరావు, నంబూరి రామలింగేశ్వర రావు, నలగట్టు ప్రవీణ్ కుమార్, నాయుడు రాఘవరావు, పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి.. సంజయ్

## -సంక్షేమ హాస్టల్ లో పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలి..పిడిఎస్ యు





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 26)మండల కేంద్రంలోని పిడిఎస్ యు మండల కమిటీ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ హాస్టల్ లో పిడ ఎస్యు బృందం సందర్శి ంచడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు కారేపల్లి మండల కార్యదర్శి సంజయ్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలు కావస్తున్న సంక్షేమ హాస్టల్స్లో సరిగ వసతులు లేక సొంత బిల్డింగులు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. వారికి డేట్ బిల్లులు పడక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా ఉన్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది. పెండింగ్ లో ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్స్ లో సమయపాలన పాటించని వార్డెన్స్ పై చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు న్యాయం చేయాలి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ సమస్యను పరిష్కరించాలి. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం బడా కార్పొరేటు విద్యా సంస్థల శక్తులకు కొమ్ముగాస్తుంది ప్రభుత్వ విద్యా సంస్థలు కాపాడాల్సిన ప్రభుత్వం కాపాడకపోవడం ఎంతో దురదృష్టకరం. విద్యాసంస్థలు బలపేతం చేయడంలో ముందు ఉంటుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతులు కల్పించి సమస్యలను పరిష్కరించాలని వారు అన్నారు. తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై పిడిఎస్యు ఉద్యమాలు కొనసాగిస్తాదని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ నాయకులు. లోకేష్ జీవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులను ఆదుకోవాలి

## -పెనుబల్లి మండల రైతు సంఘం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
వర్షాలకు పత్తి పంట దెబ్బతిని దిగుబడి లేకపోవడంతో పత్తి రైతులను ఆదుకోవాలని రైతులు ఆందోళన చేపట్టారు. పత్తి రైతులకు మద్దతు ధర ప్రకటించాలని రైతు సంఘం మండల అధ్యక్షులు చిట్టి మొదల కృష్ణ డిమాండ్ చేశారు. పెనుబల్లి మండల రైతు సంఘం ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి రైతులు దిగుబడి రాక ఆందోళన చెందుతున్నారని, దిగుబడి తక్కువగా ఉండటం, మరోపక్క పత్తికి మద్దతు ధర లేక రైతులు వాపోతున్నారని, రైతు సంఘం మండల అధ్యక్షుడు చిట్టి మోది కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంఘం బృందం మండల రైతు సంఘం బృందం పెనుబల్లి మండలంలో పలు గ్రామాల్లో దెబ్బతిన్న పత్తి పంట వివరాలను మండల అధికారులకు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమల అరుణ్ ప్రతాప్, తడికమల్ల చిరంజీవి, బీరప్ప, బన్నీకృష్ణయ్య, కంచి వెంకటేశం, కంటే సత్యం, శీను, ముత్తయ్య, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని కార్పొరేషన్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## -సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఖమ్మం త్రీ టౌన్ / ఖమ్మం నగరంలో ఉన్న ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 29 నా బుధవారం నాడు ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ పిలుపునిచ్చారు స్థానిక బుడిగెం కిష్టమూర్తి భవనంలో సిపిఎం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాసరావు గారి అధ్యక్షతన సిపిఎం త్రీ టౌన్ కమిటీ సమావేశం జరిగింది సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో చాలా ప్రజా సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని ఆరోపించారు అరులైన వారందరికీ పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వటం లేదని ఆరోపించారు కొన్ని డివిజన్ లో సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీలు లేవని అదేవిధంగా డివిజన్ లో ఎక్కువగా కోతులు కుక్కల బెడద ఉందన్నారు అదేవిధంగా త్రీ టౌన్ లో ప్రభుత్వ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని సూచించారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రావు త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యురాలు పత్తిపాక నాగ సులోచన కార్పొరేటర్ యర్రా గోపి త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ కే సైదులు, ఎస్ కే ఇమామ్ శీలం వీరబాబు, యర్రా మల్లికార్జున్, త్రీ టౌన్ కమిటీ సభ్యులు ఎస్కే బాబు గబ్బేటి పుల్లయ్య రంగు హనుమంత చారి సారంగి పాపారావు ఎస్.కె కాసిం, ఎస్కే అమీనా తదితరులు పాల్గొన్నారు

# రన్ ఫర్ యూనిటీను జయప్రదం చేయండి

**-దెబ్బతిన్న వరి పంటలకు నష్టపరిహారం చెల్లించాలి**

**-బిజెపి జిల్లా నాయకుడు రేగ సత్యనారాయణ**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 31న చేపట్టనున్న రన్ ఫర్ యూనిట్ (ఐక్యత పరుగు) విజయవంతం చేయాలని బిజెపి జిల్లా నాయకులు రేగ సత్యనారాయణ కోరారు. మండలంలోని వివిధ గ్రామాలలో వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రతి పంట పండుగను దేశ ఐక్యతను బలపరిచే వేదికగా మార్చుకోవాలని సూచించారు.జీఎస్టీ మార్పులను ప్రజలకు వివరించాలని సూచించారు.ఈ నెల 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ,కళ్యాణం నాగేశ్వరరావు,సయ్యద్ మోహినిద్దీన్,సూరిబాబు,గెల్లా నాగసాయి ,కందరబోయిన గోపి,కొండ హర్ష ,తేజవత్తు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# రక్తదాన శిబిరంను విజయవంతం చేయండి

**-పోలీస్ హెడ్ కానిస్టేబుల్.ఎండి.ఖాసిం**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పోలీసుల అమరవీరుల వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 31న నిర్వహించనున్న రక్తదాన శిబిరం ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఎండి ఖాసిం కోరారు. మండలంలోని కోరట్లగూడెం గ్రామంలో ఆదివారం గ్రామస్తులతో ప్రత్యేక సమావేశమును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అమరవీరులైన పోలీసులను స్మరించుకుంటూ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. తల సేమియా వ్యాధిగ్రస్తుల తో పాటు వివిధ వ్యాధులతో బాధపడే వారికి రక్తం చాలా అవసరం అన్నారు. రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని సూచించారు. యువత చెడు అలవాటులకు దూరంగా ఉండాలని సూచించారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఆదర్శంగా నిలవాలని సూచించారు.రక్తదాన శిబిరంలో పాల్గొని సామాజిక బాధ్యతను నెరవేర్చాలని సూచించారు.ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బచ్చలకూరి నాగరాజు,పాషా,సైదా తదితరులు పాల్గొన్నారు.

# చేతివృత్తులకు చేయూతనిద్దాం

**- స్వదేశీ వస్తువులే దేశాభివృద్ధికి మూలం**

**- చేనేత, వృత్తిదారుల ఉత్పత్తులు కొనడం దేశ సేవే**

**-బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల కో ఇన్చార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి**

**-ఖమ్మం మేదర్ బజార్లో బిజెపి నేతల పర్యటన**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

స్థానిక చేతివృత్తిదారులను ఆదుకోవడం ద్వారా స్వదేశీ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుతుందని బిజెపి జాతీయ నాయకుడు, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఖమ్మం నగరంలోని మేదర బజార్ ప్రాంతాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు తో కలిసి సందర్శించి, చేతివృత్తిదారులు తయారు చేస్తున్న వెదురు ఉత్పత్తులను పరిశీలించారు. స్థానిక కళాకారులు కనికరపు విజయలక్ష్మి, నాగేశ్వరావు తయారు చేసిన వెదురు బుట్టలు, అలంకార వస్తువులను స్వయంగా కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి అంటే కేవలం సాంకేతిక రంగం కాదు, ప్రతి వృత్తిదారుడి కృషి కూడా దేశ బలానికి మూలం. మనం చేతివృత్తిదారులు తయారు చేసిన వస్తువులు కొనుగోలు చేస్తే, వారికి ఆర్థిక చేయూత లభిస్తుంది. అంతేకాదు, దేశంలోని రూపాయి దేశంలోనే తిరుగుతుంది. ఇదే నిజమైన ఆత్మనిర్భర్ భారత్ మార్గం" అని తెలిపారు.ప్రధాని మోదీ పిలుపు మేరకు ప్రతి భారతీయుడు స్వదేశీ వస్తువులనే వినియోగించాలి. ఇతర దేశాల ఉత్పత్తులపై ఆధారపడితే బంగ్లాదేశ్, నేపాల్, ఫిలిప్పీన్స్, పాకిస్తాన్‌లలో కనిపిస్తున్న రాజకీయ ఆర్థిక అస్థిరత మన దేశాన్నీ తాకవచ్చు" అని హెచ్చరించారు.అదేవిధంగా ప్రపంచం అనిశ్చితి గుండా వెళుతున్న సమయంలో, మన వ్యాపారులు 'మన దుకాణాలు స్వదేశీ వస్తువులకు మాత్రమే' అని ప్రతిజ్ఞ చేయాలి. మన మార్కెట్‌లో అమ్మే ప్రతి వస్తువు భారతీయుని చెమటతో తయారవుతుందనే నమ్మకంతో ఉండాలి. ప్రతి పౌరుడు తనకుతానే ప్రశ్నించుకోవాలి %–% నేను కొన్న వస్తువు ఒక భారతీయుడు తయారు చేసిందా? ఆలోచన మారితేనే దేశం మారుతుంది" అని స్పష్టం చేశారు. చేనేత కార్మికులను కూడా ప్రస్తావిస్తూ, "చేనేత, మట్టి, వెదురు, దారాలు ఇవన్నీ మన దేశ ఆత్మను ప్రతిబింబించే చిహ్నాలు. పార్టీ కార్యకర్తలందరూ చేనేత వస్త్రాలు ధరించి, వాటి వినియోగాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి" అని పిలుపునిచ్చారు.అంతేకాకుండా, కేంద్రం తీసుకుంటున్న ఆర్థిక సంస్కరణల దిశగా భారతదేశం ఇప్పటికే ప్రపంచంలో నాలుగో ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. త్వరలో మూడవ స్థానం కూడా సాధించగలమని నమ్మకం. అయితే, అది సాధ్యం కావాలంటే ప్రజలు, వ్యాపారులు, రాజకీయ నాయకులు అందరూ 'స్వదేశీ' పట్ల కట్టుబడి ఉండాలి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి డి. వాసుదేవరావు, ప్రధాన కార్యదర్శులు నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నాయుడు రాఘవరావు, నాయకులు నున్న రవికుమార్, రంగా కిరణ్, గడిల నరేష్, పాలెపు రాము, ఏలూరి నాగేశ్వరరావు, రుద్ర ప్రదీప్, గుగ్గులోతు నాగేశ్వరరావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తోపుడు బండి సాదిక్ అలీ సేవలు చిరస్మరణీయం

**-సాదిక్ అలీ సంస్మరణ సభలో పలువురు వక్తలు**





**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ అక్టోబర్ 26 :**

సామాజికంగా తోపుడు బండి ఫౌండేషన్ అధినేత దివంగత సాధిక్ అలీ ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కవులు విద్యావేత్తలు అన్నారు ఆదివారం స్థానిక కాళోజీ నగర్ లో దివంగత తోపుడు బండి సాదిక్ అలీ సంస్మరణ సభ జరిగింది ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగిస్తూ సాదిక్ అలీ తోపుడు బండి ఫౌండేషన్ స్థాపించి రాష్ట్రంలోని హైదరాబాద్ వరంగల్ ఖమ్మం తదితర జిల్లాలలో అనేక ప్రాంతాలలో యాత్ర చేసి విజ్ఞాన దాయకమైన పుస్తకాలు పంపిణీ చేసి ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞానోదయం కలిగించారన్నారు ఇంకను నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్యారంగంలో రాణించే విధంగా సెల్ఫోన్లు ల్యాప్టాప్లు అందించారని ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు దుస్తులు నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిల్స్ బ్యాగులతో పాటుగా వారికి అవసరమైన ఆర్థిక సహకారం అందించారన్నారు ఎంతోమంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు ఆర్థిక సహకారం కూడా అందించారన్నారు సాదిక్ అలీ కుటుంబ పరంగా లాభాపేక్ష లేకుండా సామాజిక సేవకే ఆయన జీవితం అంకితం చేశారన్నారు తన సేవలు ద్వారా పేదలు హృదయాల్లో నిలిచిన ఆదర్శనీయుడుగా కవిగా పాత్రికేయునిగా కూడా సమాజానికి ఎన్నో సేవలందించి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు పొందిన వారిలో సాదిక్ అలీ ఒకరని వారు తెలిపారు పేద విద్యార్థులు ఉన్నత విద్యలు రాణించేలా తోపుడు బండి సంస్థ తరపున ఆర్థికంగా చేయూతను ఇచ్చారని వక్తలు తెలిపారు కరోనా సమయంలో పేదలకు అన్నదానం వైద్య సహాయం కూడా అందించారని గిరిజన ప్రాంతాల్లో పేదలకు తమ సేవలను విస్తరింప చేశారని అన్నారు ఈ సందర్భంగా సాదిక్ అలీ సేవలను గుర్తిస్తూ ఆయనతో ఉన్న అనుబంధమును నెమరువేసేందుకు ఖమ్మం జిల్లా కవి మిత్రులు తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో రూపొందించిన సంస్మరణ సంచికను వారు ఆవిష్కరించారు ఈ సందర్భంగా సాదిక్ అలీ చిత్రపటానికి పలువురు కవులు విద్య సామాజిక వేత్తలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు అభిమానులు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో గురుకుల విద్యాలయ సంస్థ విశ్రాంతి అధికారి ఎం పుల్లయ్య బంధుమిత్రులు ఫయాజ్ అలీ రియాజ్ ప్రముఖ కవి కపిల రామ్ కుమార్ కుటుంబ సభ్యులు ఉష సాధి బున్నీసా సలీం డాక్టర్ ఆషా సహనం ఉష కిషోర్ దత్తు సుజాత నాయకులు తోటకూర శేషగిరిరావు పసుమర్తి చంద్రరావు తక్కెళ్ళ పాటి దుర్గాప్రసాద్ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దామల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ పార్టీ జీవనది లాంటిది

## -వైరా పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ



**వైరా సూర్య ఆర్సిః-**

వైరా పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ 20 వార్డుల విస్తృత సమావేశం వైరా పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మద్దెల రవి గారి అధ్యక్షతన స్థానిక శ్రీనికేతన్ స్కూల్ ఆవరణం లో నిర్వహించటం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రాబోయే స్థానిక ఎన్నికలలో %దీ=ా% పార్టీ ఎలా ముందుకు పోవాలి, అనుసరించవలసిన వ్యూహాలు, మరియు వాటి యొక్క ప్రణాళికల గురించి కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు వివరించడం జరిగింది. ఈ సందర్భ ంగా వివిధ హోదాలలో ఉన్నటువంటి గౌరవ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అమల సాధ్యంగాన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి వచ్చిన టెండర్లు నీకెంత నాకెంత అనే విధానంతో మరి ఈ రాష్ట్రానికి రావలసిన పెట్టుబడులు రాకపోగా రాష్ట్రం అగమగోచరంగా తయారయింది,రాష్ట్ర ఎటు పోతుందో తెలియని పరిస్థితులలో సామాన్యులకే కాక పోలీసులకే రక్షణ లేని పరిస్థితి. ఆరు గ్యారెంటీలో అటుకెక్కించి ముఖ్యమంత్రి కాడ నుంచి మంత్రులు ఎమ్మెల్యేల వరకు కూడా వాటాల గురించి ఆలోచిస్తున్నారు గాని ప్రజల గురించి ఆలోచించడం లేదని పునరుద్ఘాటించారరు అదే సందర్భంగా మాట్లాడుతూ ఎవరు పోయిన ఈ పార్టీకి నష్టం లేదని ,%దీ=ా% పార్టీ జీవనాథ లాంటిది ,అది ఎప్పటికీ ఎండిపోవడం జరగదు నీళ్లు ఎప్పుడూ పారుతూనే ఉంటాయి. రాబోయే రోజులలో పార్టీ మళ్లీ అధికారంలోకి రాబోతుందని రాబోయే స్థానిక ఎలక్షన్లో ఎక్కువ స్థానాలలో బీ ఆర్ ఎస్ పార్టీ సర్పంచులుగా ఎంపీటీసీలుగా జడ్పీటీసీలుగా కౌన్సిలర్గా గెలుపొందాలని అందుకు కావలసిన వ్యూహాలు అనుసరించవలసిన పద్ధతులు పార్టీ కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది . అందరు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా దిశా కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీ ,సీనియర్ నాయకులు కట్టా కృష్ణార్జున రావు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు గారు, జిల్లా వర్తక సంఘం అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు వనమా విశ్వేశ్వరరావు,మాజీ కౌన్సిలర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు వివిధ హోదాలలో పనిచేసిన నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంతో ఆశ వర్కర్ కనకరత్నం మృతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామానికి చెందిన ఆశ వర్కర్ మృతి చెందారు. లంక సాగర్ పిహెచ్సి పరిధిలోని ముత్తగూడెం పల్లె దవాఖానా కింద రామన్నపాలెం గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్ కనకరత్నం అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. లంకా సాగర్ పిహెచ్సి వైద్యు లు, సిబ్బంది, వర్కర్లు విచారం వ్యక్తం చేశారు. లంకాసాగర్ పిహెచ్సి అధికారి కిరణ్ కుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు బి. నాగేశ్వరరావు, గూడెం సబ్ సెంటర్ సిబ్బంది, కార్యకర్తలు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# అధిక వర్షాలు వలన దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

## -బొంతురాంబాబు



**వైరా సూర్య ఆర్సిః-**

వైరా మండలం గన్నవరం గ్రామంలో ఆదివారం అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన సిపిఎం పార్టీ వైరా రూరల్ బృందం ఈ కార్యక్రమంలో బొంతు రాంబాబు పాల్గొనిమాట్లాడుతూ అధిక వర్షాల వలన దెబ్బతిన్న మంటలు కు అట్టిరైతులకు ఎకరానికి నష్టపరిహారం 30000 ఇవ్వాలని కౌలు రైతులకు 60000 రూపాయలు ఇవ్వాలనిరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఈ వర్షాలకు ప్రధానంగా పత్తి తీవ్రంగా దెబ్బ తిన్నది మరియు పెసర పంట చేతికి రాలేదు అధిక వర్షాల వలన వివిధ రకాల పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి కావున రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సర్వే చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్య లుతోట నాగేశ్వరరావు .తూము సుధాకర్ మరియు జింకల గూడెంశాఖ కార్యదర్శి షేక్ ఖాసిం పార్టీ సభ్యులు కారు నుంచి మల్లయ్య .దావీదు. యాకోబు తదితరులు పాల్గొన్నారు

# తన క్యాంపు కార్యాలయ ఉద్యోగి..దీపక్ వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించిన

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఎంపీ క్యాంపు కార్యాలయ ప్రభుత్వ ఉద్యోగి హరి నటరాజ గురు దీపక్ వివాహం పండితాపురం లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరగగా.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై.. నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలు అందజేశారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖ ర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఎంపీ క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం విజయవంతం

## - 176 మందికి వైద్య పరీక్షలు, -డాక్టర్ రాఘవేంద్రారెడ్డి వెల్లడి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**






మండల కేంద్రంలో నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్,భక్త రామదా సు సర్వీసు సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో సియాన్ క్యాన్సర్ క్లినిక్ హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం విజయవంతమైంది.ఈ వైద్య శిబిరంలో నేలకొండపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన 176 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.పాప్ స్మియర్, మామోగ్రఫి పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు.వైద్య సేవలు పొందిన వారిలో 68 మంది పురుషులు,108 మంది మహిళలు ఉన్నారు.ఈ సందర్భంగా వైద్య సేవలు అందించిన డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ శ్యామ్ మాట్లాడుతూ...నేటి ఆధునిక జీవన విధానంలో భాగంగా ప్రజలు పలు రకాల ఆహారపు అలవాట్ల వల్ల క్యాన్సర్ వంటి ప్రమాదకర జబ్బులకు గురవుతున్నారన్నారు. గుట్కాలు,పాన్ పరాగులు, గంజాయి,డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు యువత అలవాటు పడి క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు.ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ మంచి ఆహారపు అలవాట్లకు ప్రాధాన్యత ఇవ్వాలని,వేపుడు కూరలు,పదార్థాలకు దూరంగా ఉండాలని, సొంత ఇంటి ఆహార పదార్థాలు మాత్రమే తినాలని సూచించారు. క్రమశిక్షణాయుతమైన జీవితం గడపాలని,నిత్యం శారీరిక శ్రమ చేయాలని, వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.ఈ వైద్య శిబిరంలో టెక్నీషియన్ గడ్డం దయాకర్,కిరణ్ సింగ్ సాయి కిరణ్ ,కే సుజాత, ఈగ అనిల్ కుమార్, వసుంధర ఒకేషనల్ కాలేజీ విద్యార్థులు వైద్య సేవలకు సహకారం అందించారు. బండారుపల్లి నాగేశ్వరరావు,బండి పుష్పలత,ఎస్.కె తానిషా, బీపీ చెక్అప్ చేసి వైద్య సేవలకు సహకరించారు. ఈ వైద్య శిబిరంలో నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ కార్యదర్శి కె.వి.రామిరెడ్డి,కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ చెరువు నరసింహారావు,మందడపు నారాయణరావు,కొంగర నారాయణరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్,ఎస్ కే జమాల్ పాషా,భూక్య కృష్ణ మంకెనపల్లి నరసింహారావు,కోదండ రామారావు,ఎస్.కె అబ్దుల్, ఎస్ మల్లికార్జునరావు, కొత్త సోమశేఖర్,భక్త రామదాసు సర్వీస్ సొసైటీ కార్యదర్శి గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండా రవీందర్,పచ్చ తిరుపతయ్య,వి నారాయణరావు,ఆర్ రమేష్,వై సైదయ్య,వై లెనిన్,ఎస్.కె కాశీం, లింగస్వామి,లక్ష్మయ్య, చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గోవింద్ తండాలో బాలిక మృతి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 26)టూత్ పేస్టు అనుకుని ఎలకల మందు తిన్న బాలిక చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం గోవింద్ తండాలో చోటుచేసుకుంది గోవింద్ తండాకు చెందిన ధారావత్ మానస (3) ఈనెల 17న ఇంట్లో పేస్టు అనుకోని ఎలకల మందు తిన్నది. బాలికను తల్లిదండ్రులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాదు తరలించగా చికిత్స పొందుతూ బాలిక ఆదివారం మృతి చెందింది. బాలిక తండ్రి కిషన్ ఫిర్యాదు మేరకు కారేపల్లి ఎస్ఐ బైరు గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సింగరేణి సీఐగా సాగర్ బాధ్యతల స్వీకరించారు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్26) సింగరేణి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూనావత్ సాగర్ ఆదివారం బాధ్యతల స్వీకరించారు.ఆయన ప్రస్తుత సీఐ తిరుపతిరెడ్డి నుండి బాధ్యతలు చేపట్టారు.వైరా సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా పనిచేసిన సాగర్ బదిలీపై సింగరేణి వచ్చారు.ఇక్కడ పనిచేసిన బి.తిరుపతిరెడ్డి డీజీపీ కార్యాలయం హైదరాబాద్ కు వెళ్లారు.

# "కారు" కూతల కావరం

**-తాబేదార్లుగా ఉపాధ్యాయులు**

**-చోదకుల్ని చేస్తున్నా చోద్యం చూస్తున్న అధికారులు**

**-ఉన్నతాధికారుల అండ ఉందని ప్రగల్భాలు**

**-వివరణ అడిగితే తప్పేముంది అని బుకాయింపు**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పి,ఉపాధ్యాయుల్ని పర్యవేక్షిస్తూ, సూచనలియాల్సిన విద్యా శాఖాధికారి,కొంతమంది ఉపాధ్యాయులను తన తాబేదార్లుగా,వాహన చోదకులుగా మార్చే పనిలో పడ్డాడు.సదరు అధికారి చేష్టలకు మండల ప్రజలు మండి పోతున్నా,నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్న చందంగా వ్యవహరిస్తున్న తీరు పలువురిని విస్మయానికి గురిచేస్తుంది.ఇటీవలి కాలంలో విద్యాశాఖ లో అరాచకాలు, పరాచికాలు తారస్థాయికి చేరి పతాక శీర్షికల్లో పాఠకుల్ని అలరిసు ్తన్నాయి.ఇంత జరుగుతున్న గురువిందలు గుది గుచ్చుకొని రివర్స్ బ్లాక్ మెయిల్ కి దిగడం,అబద్ధాలతో పబ్బం గడుపుకోవడం ఆనవాయితీ గా,అలవాటుగా మారడం విశేషం.వివరాల్లోకి వెళ్తే కొన్ని ఏళ్లుగా మండలంలో తిష్ట వేసి,ప్రతి అధికారిని తన కనుసన్నలలో పెట్టుకొని, తనకున్న ఆర్థిక,అంగ బలంతో ఎన్నో ఫిర్యాదులు తనపై వచ్చినా రాజకీయ నేత అండదండలతో చర్యలు లేకుండా లాబీయింగ్ నడిపి,అంతా నా ఇష్టం,నేను చేసింది చట్టం,చెప్పేది వేదం, నన్ను ఎవరు ఏమి చేయలేరు అంటూ అహంకార ధోరణిలో వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవడమే కాకుండా,ప్రభుత్వ ధనాన్ని సైతం దుర్వినియోగపరుస్తున్న మండల విద్యాశాఖలో ఉన్న ఓ ఉన్నత అధికారిపై "నేటి దినపత్రిక సూర్య" ప్రత్యేక కథనం.ఆయన బయటకు అడుగు పెట్టాలి అంటే ప్రభుత్వం నుంచి నెలకు వేలకు వేలు జీతం తీసుకునే ఒక ఉద్యోగి అంగరక్షకుడి గా,డ్రైవర్ గా ఉండాలి.మండలంలో ఎంతో బాధ్యతగా నిర్వర్తించాల్సిన తన బాధ్యతలను అత్యంత విలువైన విఐపి పోస్ట్ గా భావించి రాజకీయ నేతల మెప్పుకోసం విధి నిర్వహణలో తన విధులను సైతం పక్కనపెట్టి ,స్వచ్ఛంద సంస్థలు చేసే కార్యక్రమాలలో పాల్గొంటున్నాడని గతంలోనే అనేక ఆరోపణలు ఉన్నాయి.మండలంలో ఐదుగురు గురు సి.ఆర్.పి లు ఉండగా అందులో కుర్నవల్లి కాంప్లెక్స్ లో ఇద్దరు,నూతనకల్ కాంప్లెక్స్ లో ఇద్దరు,తల్లాడ కాంప్లెక్స్ లో ఒకరు విధులు నిర్వహిస్తున్నారు.ఇందులో ఒకరు ఎమ్మార్సీ లో ఉంటూ అప్పుడప్పుడు పాఠశాలలు పర్యవేక్షణ సమయంలో ఆ ఉన్నత అధికారి వెంట వెళ్తుంటాడు.సుమారు 18 సంవత్సరాలుగా మండలంలో వివిధ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తూ ,15 సంవత్సరాలుగా ఉన్నతాధికారిగా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక మహోన్నత బాధ్యతయుతమైన పదవిలో ఉంటూ,దానికి కళంకం తెచ్చేలా వ్యవహరిస్తూ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మండలంలో ఆ అధికారి తన పర్యవేక్షణ లోపం,అహంకార పూరిత ధోరణి వలనే విద్యా సంవత్సర ప్రారంభ దశలో నడుస్తున్న మంగాపురం,బిల్లుపాడు, వెంకటాపురం,ముద్దునూరు గ్రామాలలోని పాఠశాలలు రెండు మూడు నెలలు గడిచిన తర్వాత విద్యార్థులు లేరని కారణంతో మూతపడుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా తన అనుచరులుగా ముద్ర వేసుకొని ప్రచారం జరుగుతున్న ఈ పాఠశాలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు డిప్యూటేషన్ మీద వేరే పాఠశాలలో విధులు కేటాయించి వారి పని వారిని చేయనీయకుండా తన వెంట తిప్పుకుంటున్నాడని అనేకమార్లు ఫిర్యాదు చేసినా తన పంథా మార్చుకోవడం లేదని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.గత శు క్రవారం అనగా 24వ తేదీన మండల విద్యాశాఖ అధికారి ముద్దునూరులోని హరిజనవాడలో గల పాఠశాల ఆవరణలో ఫ్రీ ప్రైమరీ స్కూల్ ఓపెనింగ్ కు తన వెంట ఒక సి.ఆర్.పి ని, నారయ్య బంజర గ్రామంలోనీ పాఠశాలలో డిప్యూటేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఒక ఉపాధ్యాయుడిని,కనీసం సంబంధిత కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తన వెంట కారు డ్రైవర్ గా ఆ ఉపాధ్యాయున్ని తీసుకువచ్చాడని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు.విద్యార్థులకు విద్య నేర్పమని ప్రభుత్వ జీతం ఇస్తుంటే మీ వెంట తిప్పుకోవడం ఏమిటని మీడియా ప్రతినిధులు ప్రశ్నిస్తే, ఏమవుతుంది తీసుకొస్తే అంతా నా ఇష్టం అంటూ అహంకారపూరిత సమాధానం చెప్పాడని వారు ఆరోపించారు.యిట్టి విషయాన్ని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలికి, జిల్లా విద్యాశాఖ ఏ.ఎం.ఓ కు సమాచారం అందించినా చర్యలు లేవని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.గతంలో కూడా మండల విద్యాశాఖ అధికారి అన్నారుగూడెంలో ఇదే ఉపాధ్యాయుని డ్రైవర్ గా పెట్టుకుని పాఠశాల పర్యవేక్షణకు రాగా ఇదేమిటని ప్రశ్నిస్తే సెలవు తీసుకోవటానికి వచ్చాడని మాయమాటలతో బుకాయించాడని గ్రామస్తులు తెలిపారు.అంతేగాకుండా గతంలో మంగాపురం పాఠశాలలో విధులు నిర్వహించిన ఒక ఉపాధ్యాయుడిని తన వెంట ఉంచుకొని ఎమ్మార్సీలో పనిచేయించుకోవడంతో అనేకమార్లు పలు పత్రికల్లో కథనాలు ప్రచురితమైనాయి.

అయిన అవి ఏమి పట్టనట్టు వ్యవహరించడమే కాకుండా పాఠశాల భవనం లోపల కొంతకాలం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పోస్ట్ ఆఫీస్ ని నడిపించి,పిల్లల్ని వరండాలో కూర్చోబెట్టి సిఆర్పి తో పాఠాలు బోధిస్తూ ఉండటంతో విసుగు చెందిన గ్రామస్తులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించడంతో పాఠశాల మూత పడటానికి కారణమయ్యాడనీ ఆ గ్రామస్తులు ఆరోపించారు. మల్సూర్ తండా పాఠశాల ఆవరణలో పంచాయతీ కార్యాలయాన్ని నిర్మించినందుకు నాటి కలెక్టర్ పనిష్మెంట్ ఇచ్చినా తీరు మార్చుకోకుండా వెంకటాపురం పాఠశాల భవనం లో అంగనవాడి సెంటర్ ను నడిపిస్తున్నాడని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా మూతపడిన పాఠశాల గ్రాంట్ విషయంలోను,డిప్యూటేషన్ విషయంలో,మధ్యాహ్న భోజన పథకం బిల్లుల విషయంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని,వీటన్నింటిపై విచారణ జరిపి,కారకుడైన మండల విద్యాశాఖ లో ఉన్న ఆ ఉన్నత అధికారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయండి

**-స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్**




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సత్తుపల్లి డివిజన్ ముఖ్య కార్య కర్తల సమావేశం పెను బల్లి మండల కేంద్రంలోని చలమల సూర్యనా రాయణ భవనం లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. గత రెండు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉందని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు. గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పిజి కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బంద్ కు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి ,1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందని విమర్శించారు.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను, ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు మరియు ఇంజనీరింగ్ కళాశాలలు ప్రొఫెషనల్ కళాశాలలు, యూనివర్సిటీల బంద్ కు పిలుపునివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ బంద్ లో విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు బెజవాడ సాయి శేషు సత్తుపల్లి డివిజన్ అధ్యక్షురాలు సత్య డివిజన్ గర్ల్స్ కన్వీనర్ పర్వీన్ పెనుబల్లి మండల కార్యదర్శి బాలాజీ నాయక్ కల్లూరు మండల కార్యదర్శి భాను,మనీషా, భవాని , మణి తదితరులు పాల్గొన్నారు.

## భార్య పుట్టిన రోజు భర్త రక్తదానం

**-మంద వెంకటేశ్వర్లు సీనియర్ నడక సాధకులు**





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారు ఆదివారం పెవిలియన్ గ్రౌండ్ లో రక్తహీనతతో బాదపడున్న తలసేమియా పిల్లలను కాపాడేందుకు రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాధకులు తన భార్య మంద సుశీల పుట్టిన రోజు సందర్భంగా భర్త మంద వెంకటేశ్వర్లు రక్తదానం చేయడం చాల సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అంటూ తలసేమియా వ్యాధి తల్లిదండ్రుల ద్వారా వచ్చే జన్యు పరమైన లోపం దీని కారణంగా పిల్లలకు డిటెక్టివ్ అయితే ప్రతి పది పదిహేను రోజులకు ఒకసారి తలసేమియా వ్యాధి పిల్లలు రక్తం ఎక్కించుకోవాలస్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో రక్తం దొరకడం కష్టతరమైన పని అని ఇటువంటి పరిస్థితి ఎవ్వరి పిల్లలకైనా రాకుడదని అన్నారు. పిల్లలకు పుట్టుకతోనే తలసేమియా రాకుండా చేయాలని తలసేమియా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని మేనరికం వివాహాలు వ్యతిరేకించాలని కోరారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం పరితపిస్తూ ఇటువంటి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్న సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారిని అభినందించారు. తలసేమియా పిల్లలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పౌర సమాజానికి పిలుపునిచ్చారు.

# ఈ నెల 30 న రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయండి

**-పేద విద్యార్థుల జీవితాలతో చేలగటమాడుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**-పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం నగర ముఖ్య కార్యకర్తల సమావేశం నగర కేంద్రంలోని సుందరయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దనెక్కారు అన్నారు గత రెండు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పిజి కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బంద్ కు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి ,1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ




ఈనెల 30 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు మరియు ఇంజనీరింగ్ కళాశాలలు ప్రొఫెషనల్ కళాశాలలు, యూనివర్సిటీల బంద్ కు పిలుపునివ్వడం జరుగుతుందని. ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ బంద్ లో విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వంకాయల రాజు, త్రినాధ్, లోకేష్ ,మనోజ్, రమణ, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుడికి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక సహాయం అందజేత







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

స్థానిక జూబ్లీ పురకు చెందిన క్రీడాకారుడు కొండె శివశంకర్ జాతీయస్థాయి పరుగు పందెం పోటీలకు రాష్ట్ర జట్టు నుండి ఎంపికయ్యాడు. ఖమ్మం జిల్లా నుంచి ఒక్కడే సెలెక్ట్ కావడం విశేషం. ఇతను నవంబర్ 8 ,9 %డ%10 తారీకులలో గోవాలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు వెళ్లాల్సి ఉంది. కానీ తల్లిదండ్రులు రోజువారి కూలి పనులు చేసుకుంటూ కుటుంబం పోషిస్తుంటారు. వారికి ఆర్థిక స్తోమత లేని కారణంగా జాతీయస్థాయి పోటీలకు వెళ్లేందుకు రవాణా ఖర్చుల నిమిత్తం 46 డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ వినతి మేరకు క్రీడలను ప్రోత్సహి ంచే ఉద్దేశం కలిగి స్థానికులు


National Youth Sports And Education Federation (INDIA)

"National Youth Game Championship 2025"
Date: 08th to 10th November 2025

SELECTION LETTER

This is to certify that

Mr. KONDE SHIVA SHANKAR S/o Shri RAMULU

District KHAMMAM Place GANDHICHOWK has District Players are selected State Team. The State Team Participate in "National Youth Game Championship 2025" held at - Madgaon Goa from Date 08th to 10th November 2025 Organized by- National youth sports and education federation, India

Congratulation to him/her

Your in sports

Mr. Hemant Pawar
Working President
(National youth sports and education federation, India)

అయినటువంటి నల్లమల వెంకటేశ్వరరావు గారు Rs5000/-, మరియు కర్నాటి వీరభద్రం గారు Rs. 3000/- కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు షేక్ రజ్జి గారుRs 2000/- అతనికి ఆర్థిక సహాయం చేశారు. అతను మెడల్ సాధించి ఖమ్మంజిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేస్తాడని ఆశిస్తూ... జూబ్లీపుర యువకుడు శివను ఆశీర్వద్దిదాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తొగరు భాస్కర్, ఎమ్మె రామకృష్ణ, Md.మస్తాన్, మంగ శ్రీశైలం, ఎమ్మె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు చిన్నారికి ఆశీస్సులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చిన్నారి ఆరోహి క్లీంకారను ఆశీర్వదించారు.ఎంపీ రవిచంద్ర సన్నిహితులు,ప్రముఖ పాత్రికేయులు,రాష్ట్ర కాపు జేఏసీ ఛైర్మన్ చందు జనార్ధన్ మనుమరాలు,చందు నాగేంద్ర-అశ్రిత దంపతుల కూతురు ఆరోహి క్లీంకారకు తన ఆశీస్సులు అందజేశారు.చిన్నారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

# కేశ్వాపురం గ్రామస్థుల వనభోజనం ఉత్సాహంగా

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఎంత దూరంగా ఉన్నా, మన ఊరు మనసులోనే ఉంటుందనే సత్యాన్ని మరోసారి చాటుతూ, హైదరాబాద్‌లో నివసిస్తున్న కేశ్వాపురం గ్రామస్థులు ఆదివారం కార్తీక మాస వనభోజనాన్ని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. నగరంలోని ఆదిభట్లలో పచ్చని చెట్ల నడుమ, గ్రామ వాతావరణాన్ని తలపించేలా ఆత్మీయంగా ఈ కార్యక్రమం జరిగింది.

ఆటలు, పాటలు, సరదా పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలతో వేదిక కేరింతలతో మార్మోగింది. పిల్లల నవ్వులు, పెద్దల స్నేహపూర్వక సంభాషణలు, ఫోటో సెషన్‌లు, అందరూ కలసి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రతి ఒక్కరూ తమ ఊరి బంధాలను మళ్లీ గుర్తుచేసుకుంటూ, "ఇది మన ఊరి హృదయం ఇక్కడే కొట్టుకుంటుంది" అనిపించేలా గడిపారు.ఈ కార్యక్రమానికి రాలేకపోయిన వారు ఫోటోలు, వీడియోలు చూసి నిజంగానే కోల్పోయామని ఫీల్ అయ్యేలా వాతావరణం నెలకొంది. ఈ వనభోజనం కేవలం ఒక సమావేశం కాదు, ఊరి మనసులను మళ్లీ కలిపిన ఒక అనుభూతి అని ప్రతి ఒక్కరూ భావించారు.సంఘటనా వేదికగా నిలిచిన ఈ వనభోజనం కేశ్వాపురం వారందరికీ ఒక మధుర జ్ఞాపకంగా నిలిచింది. పాత బంధాలను కొత్త ఉత్సాహంతో మళ్లీ కలిపిన ఈ కార్యక్రమం, గ్రామాభివృద్ధికి ఒక కొత్త దిశ చూపిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. గత ఏడాది మాదిరిగానే గ్రామానికి చెందిన ఆదిభట్ల మునిసిపల్ కమీషనర్ నల్లమల బాలకృష్ణ, శైలజ, గోపాలకృష్ణ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించి కార్యక్రమం విజయవంతంగా జరిగేలా చేశారు.

# శ్రీ ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్ డెవలపర్స్ ఆధ్వర్యంలో గౌతమ బుద్ధుని విగ్రహావిష్కరణ

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ఘనంగాఆవిష్కరించారు. ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్ అండ్ డెవలపర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాల ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ బుద్ధిని పోదాంలేటి సమాజానికి ఎంతో అవసరమని ఆయన చూపిన అహింసా మార్గం సత్యం శాంతి సూత్రాలు మనిషికి నిజమైన మానవత మార్గంలో నడిపిస్తాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఐక్యతతో ఇలాంటి ప్రతీక విగ్రహాలు ప్రతిష్టించడం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్ అండ్ డెవలపర్స్ సంస్థ ప్రతినిధులు గ్రామ పెద్దలు యువత మహిళలు పాల్గొన్నారు. విగ్రహవిష్కరణ అనంతరం బుద్ధుని జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు సత్సంగం నిర్వహించారు. శాంతి సమత మానవత సందేశాలతో పిండిప్రోలు గ్రామం బుద్ధుని బోధనలు మళ్ళీ ప్రతిధ్వనించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ ఇన్ఫ్రా శ్రీనివాస్ బోగా గ్రామంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన



5 లో..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం 27, అక్టోబర్ 2025

# చలికాలం అక్రమాలకు అనుకూలం

- ఏదైనా అర్ధరాత్రి తర్వాతనే రవాణా
- అక్రమానికి కాదేదీ అనర్హం
- రేషన్ బియ్యం,ఇసుక,పాత ఇనుము, నిషేధిత గుట్కా, టేకు కలప,పశువులు,బొగ్గు ఇలా అనేకం

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-** చలికాలం వచ్చిందంటే చాలు అక్రమార్కుల పంట పండినట్లే..ఏ వస్తువులనైనా సులువుగా ఎవరికీ కనబడకుండా చక్కబెట్టుకోవచ్చు. రేషన్ బియ్యం,ఇసుక,పాత ఇనుప సామాన్లు, గుట్కాలు, పశువులు, టేకు దిమ్మెలు ఇలా అనేక సామాన్లు ఎక్కడినుండి ఎక్కడకు చేరుకోవాలో ఖచ్చితంగా చేరుతాయి. మణుగూరు ప్రాంతానికి ఒక ప్రక్క గోదావరి తీరం మరో ప్రక్క ఆటవీప్రాంతం ఉండడం వల్ల రవాణా మార్గాలు మెండుగా ఉన్నాయి.చలికాలంతో పాటు అక్రమాలకు గోదావరి తోడవడంతో అర్ధరాత్రి అక్రమ వ్యాపారాలకు అడ్డాగా తయారైంది.



2 లో..

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

- స్థానిక ఎన్నికల విజయం కోసం సమిష్టిగా కృషి చేయాలి
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా



2 లో..



**మణుగూరు ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్)-**రాబోయే స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపునిచ్చారు. ఆదివారం మణుగూరు తెలంగాణ భవన్ ప్రాంగణంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి

-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



2 లో..

- విద్య, నైపుణ్యంతోనూ ఎదగాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



## యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం నా బాధ్యత



2 లో..

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )-** స్వయం కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యమని, పిల్లలకు విద్య అందించడం ద్వారా కుటుంబాల సామాజిక, ఆర్థిక స్థితిలో విశేష మార్పు తీసుకురావచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆదివారం పాల్వంచ మండలంలోని బంద్రుగొండ పంచాయతీ పరిధిలోని కోయగట్టు గొత్తికోయ గ్రామాన్ని సందర్శించిన ఆయన, గ్రామీణ ప్రజలతో ముచ్చటించి అభివృద్ధి చర్యలను సమీక్షించారు

# యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం నా బాధ్యత



.ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలిసి గ్రామంలో మట్టితో ఇటికలు సిఎస్ఈబి (కంప్రెస్డ్ స్టెబిలైజ్డ్ ఎర్త్ బ్లాక్) తయారీ విధానాన్ని స్వయంగా ప్రదర్శించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతీ చిన్న పనికీ ప్రభుత్వంపై ఆధారపడకుండా, స్వయం కృషితో ముందుకు సాగాలని గ్రామస్తులను ప్రోత్సహించారు. ఉదయం పూట ఖాళీ సమయాన్ని వినియోగించి, వారు స్వయంగా ఇటుకలు తయారు చేసుకుని గ్రామంలో పాఠశాల భవనం నిర్మాణానికి ఉపయోగించుకోవాలని సూచించారు. అడవుల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, అటవీ ప్రాంతంలో చెట్లు నరకకుండా ఉపాధి హామీ పథకం ద్వారా ప్రత్యామ్నాయ జీవనాధారాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో గ్రామస్తులు చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, వెదురు సాగు వంటి ఉపాధి మార్గాలను ఎంచుకుని స్థిరమైన ఆదాయం పొందవచ్చని ఆయన తెలిపారు. భావి తరతరాల అభివృద్ధికి విద్యే పునాది అని పేర్కొంటూ, గ్రామంలోని పిల్లలు చదువులో ముందుకు సాగేందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు. చదువుకున్న యువతకు ప్రభుత్వం అందించే స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలను ఉపయోగించుకుని స్వయం ఉపాధిని సాధించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి కలిగిన యువతను ఉపాధి అవకాశాలతో కలిపే బాధ్యతను తాను స్వయంగా తీసుకుంటాను అని కలెక్టర్ అన్నారు. గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల చొరవతో పాటు అధికారుల కృషి కూడా అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, ఎంపీఓ చెన్నకేశవులు, ఏపీఓ పోరండ్ల రంగా, ఆర్ఐ ప్రసాద్, అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్, ఈసీలు రాజు, తిరుపతయ్య, గ్రామ కార్యదర్శులు నారాయణ, ప్రవీణ్ కుమార్, శంకర్, రాములు తదితర అధికారులు పాల్గొన్నారు.

# చలికాలం...అక్రమాలకు అనుకూలం



చిన్న చిన్న ఆటోల ద్వారా రేషన్ బియ్యాన్ని తరలించే విషయం ఆ "బ్రహ్మ"దేవుడు తప్ప ఎవరూ కని పెట్టలేరు. అలా ఉంటుంది వాళ్ళ స్కెచ్. ఒక్క రేషన్ బియ్యానికే మణుగూరు పట్టణంలో మరూబేరం చేసే బ్రోకర్ల సంఖ్య కూడా ఎక్కువే. వీరందరికి మళ్లీ డాన్ వేరే ఆయన అన్నీ ఫోన్ల ద్వారానే నడిపిస్తాడు. ఇక ఇసుక విషయానికొస్తే ఇసుక రవాణా చేసే తిప్పర్లకు వే బిల్లు ఉండదు. ఒకవేళ ఉన్న అది అదే రోజు మధ్యాహ్నాం వే బిల్లు ఉంటుంది. అర్ధరాత్రి ఎవరైనా అడిగితే బండి బ్రేక్ డౌన్ అని చెప్పడం మామూలే. మణుగూరు ఏరియా (సింగరేణి,పవర్ ప్లాంట్) పారిశ్రామిక ప్రాంతం కావడంతో పాత ఇనుప సామాన్ల అక్రమం కూడా రాత్రి పూట మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. కొంతమంది పాత ఇనుము దుకాణాలు అన్ని వేళలా అందుబాటులో ఉంటాయి. మరి పరిశ్రమల సెక్యూరిటీ సిబ్బంది లేరా అంటే..ఉన్నారు. అడపాదడపా దొరికినప్పుడల్లా కేసులు పెడతారు. మళ్లీ మామూలే. ఇదిలా వుండగా కొంతమంది టేకు కలప వ్యాపారం గోదావరి నదీ ద్వారా ఆవలి ఒడ్డున ఉన్న చర్ల మండలం లోని దేవరపల్లి,ఆర్.కొత్తగూడెం, పెద్దిపల్లి నుండి మణుగూరుకు, పినపాక మండలంలోని భూపతిరావు పేట,టి.కొత్తగూడెం ఇలా అనేక



గ్రామాలకు టేకు ముడి సరుకు(టేకు దిమ్మెలు) చేరి ఇక్కడనుండి వస్తువుల రూపంలో రాజధానికి చేరుతున్నాయి. అంతే కాకుండా పశువులు కూడా గోదావరి మీదుగా మణుగూరులోని విజయనగరం గ్రామానికి చేరి అక్కడినుండి అర్ధరాత్రి దాటిన తర్వాత అక్రమంగా కబేళాకు తరలుతున్నాయి. ఇదంతా ఇలా ఉంటే కొంతమంది రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాల ద్వారా నిషేధిత గుట్కా వ్యాపారం గుట్టుచప్పుడు కాకుండా కానిస్తున్నారు. పోలీసుల నిఘా ఉన్నప్పటికీ చలికాలంలో ఏ సమయంలో..ఏ మార్గం గుండా రవాణా చెయ్యాలో అక్రమార్కులకు తెలుసు...

## కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ క్యాంప్‌లో కార్డియాలజీ , న్యూరాలజీ– నిఖిల్ హాస్పిటల్,హైదరాబాద్, న్యూరాలజీ, యురాలజి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ –డెక్కన్ హాస్పిటల్ నిపుణ వైద్యులు సేవలు అందించారు.సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 135 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ హెల్త్ క్యాంప్‌ను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం ఆదేశాల మేరకు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సలహా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో ఏర్పాటు చేశారు. అడిషనల్ సీఎంవో ఉష గారు పర్యవేక్షణలోఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ డా.విశ్వమేది , డిప్యూటీ పర్సనల్ మేనేజర్ పి.బి. అవినాష్, మెయిన్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి

**–ఈనెల 28న మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలను ఘనంగా జరపాలి**

**– రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ అయ్యప్ప నగర్ లోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అయన మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా,రైతు రుణమాఫీ,సన్నధాన్యానికి క్వింటాకు రూ 500 బోనస్, రైతు బీమా,వంటి పథకాలు మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, సబ్సిడీ ధరలపై గ్యాస్ పంపిణీ, ఉచిత సన్న బియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు, తెల్ల రేషన్ కార్డుల,పంపిణీ వంటి మహత్తర పథకాలు చేపట్టిందన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇందిరమ్మ ఇళ్ళకు రూ 5 లక్షల, భూభారతి చట్టం తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ కె దక్కిందన్నారు. ఈనెల 28 తేదీన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను పాల్వంచలో ఘనంగా జరపాలని కొత్వాల అన్నారు. మండలంలోని అన్ని పంచాయతీలలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులతో కేక్ కటింగ్ జరపాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అన్నదానాలు నిర్వహించాలన్నారు. ఫ్లెక్సీలు కట్టించి జన్మదిన కేక్ కటింగ్ లు జరపాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, కాపర్తి వెంకటాచారి, చింతా నాగరాజు, దారా చిరంజీవి, ఉండేటి శాంతి వర్ధన్,వై వెంకటేశ్వరరావు,షేక్ చాంద్ పాషా,డిష్ నాగేశ్వరరావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, కటుకూరి శేఖర్ బాబు, వాసుమల్ల సుందర్రావు,ఆవుల మధు, రవి గౌడ్, ఓల్లపల్లి రాంబాబు, గుగులోతు నందిని, భానోత్ బాలాజీ నాయక్, భూక్య ప్రసాద్,బండి నాగరాజు,పి వెంకన్న,బి అశోక్, ధర్మసోత్ చిన్న రాములు, ఉమా ప్రసాద్, సదాశివ, తెల్లం మల్లేష్,మాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ




ఈ క్రమంలో రేగా కాంతారావు పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం పార్టీ ఎజెండా, భవిష్యత్ ప్రణాళికలపై విలువైన సూచనలు, సలహాలిచ్చారు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ కార్యకర్తలు మరింత చురుకుదనంతో, ఐకమత్యంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, సీనియర్ నాయకులు వట్టం రాంబాబు, పోశం నరసింహారావు, ముత్యం బాబు, అక్కి నరసింహారావు, నూకారపు రమేష్ , తడిక మల్ల ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని నలుగురికి గాయాలు

**ముగ్గురి పరిస్థితి విషమం.. ఒకరికి తీవ్ర గాయాలు..**

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని దాస్ తండా సమీపంలో ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఆదివారం రాత్రి ఢీకొన్నాయి. సంఘటన మండలంలోని మంగలితండా వైపు నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం, టేకులపల్లి నుంచి బోడు వైపు వెళ్తున్న మరో ద్విచక్ర వాహనం ఎదురెదురుగా నీకు ఉన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ముగ్గురు ముగ్గురు వ్యక్తులు రాంపురం చెందిన కేలోత్ లచ్చిరాం, సక్రు, కేలోత్ నరసింహ, మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. గాయలైన వారిని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. టేకులపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ , టీపీసీసీ జనరల్ సెక్రటరీ

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలో చాతకొండలోని ఎస్ ఎస్ పంక్షన్ హాలు నందు ప్రముఖ వ్యాపారస్తులు పల్లపోతు. శ్రీనివాసు కుమార్తె సుధేష్ణలక్ష్మి వెడ్స్ నితేష్ వివాహ నిశ్చితార్థం వేడుకకు ఎంపీ రఘురాంరెడ్డి,టిపిసిసి జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న,సుజాతనగర్ మండల అధ్యక్షులు రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, జెవిఎస్ చౌదరి,జిల్లా యువజన అధ్యక్షులు చీకటి కార్తీక్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు కరీం పాషా, ఓబిసి టౌన్ అధ్యక్షులు జయప్రకాష్, ఓబిసి నాయకులు వెంకట యాదవ్, టౌన్ కాంగ్రెస్ నాయకులు కేకే ,వాసు,సుందర్ రాజు,హైమావతి పాల్గొన్నారు.



# సిపిఐ శతవసంతాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి

**-కమటం వెంకటేశ్వరరావు**




**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో ఆదివారం సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండలం సహాయ కార్యదర్శి మేలపుర సురేందర్ రెడ్డి అధ్యక్షతన అశ్వాపురం మండల కార్యవర్గ కౌన్సిల్ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న పార్టీ వందేళ్ళ ఉత్సవాలకు ముఖ్య నాయకులు కార్యకర్తలు, అనుబంధ సంఘాలు భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు మన భారతదేశ నలుమూలల నుండే కాకుండా. 40 దేశాల నుండి కూడా ప్రతినిధులు హాజరవుతున్నారని. ఆయన తెలిపారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ల చరిత్ర లో నిలిచి ఉత్తేజంగా నిలుస్తుందని అన్నారు. అశ్వాపురం మండలానికి భారత కమ్యూనిస్టు పార్టీకి భారతదేశ రాజకీయాలలో ఒక ప్రత్యేక స్థానం ఉందని అధికారం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం హక్కులు సంక్షేమం సాధనైజేయంగా పనిచేసిన ఏకైక పార్టీ ఒక్క భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు. సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగి అనేక పోరాట విజయాలను అందించిన సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ చరిత్రను ఇంటింటికి తెలియజేయాలని నేటి తరానికి ఉద్యమ చరిత్రను అందించడంతోపాటు కార్యోన్ముకలను చేయడమేఈ శతాబ్ది ఉత్సవాల ముగింపు లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండలం కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి,తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

**-ఎస్సై యయాతి రాజు**



అశ్వారావుపేట.ఆర్సి, సూర్య (మేజర్న్యూస్ )- మండల వ్యాప్తంగా మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ వారి వాహనాలకే కాక పక్కవారి వాహనాలకు సైతం ప్రమాదాలు తెచ్చిపెడుతున్న మైనర్ల పై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించామని ఎస్సై యయాతి రాజు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు కలిగిన మైనర్లు ద్విచక్ర వాహనాలు, ఇతర రకాల వాహనాలు నడిపినట్లు గుర్తిస్తే వారిపై వాహన యజమానులు, వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తప్పవన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి ఆపి వారికి మొదటి తప్పిదముగా వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి వదిలివేయడం జరుగుతుందన్నారు. మరలా ఇలాగే వాహనాలు నడుపుతూ పట్టుబడితే రూ.5 వేలు జరిమానా విధిచడం జరుగుతుందన్నారు. మరోసారి వాహనం నడుపుతూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తే వారి తల్లిదండ్రులకు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. మరలా మరలా అదే విధంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకి కారణమైతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి లైసెన్స్ ను జీవితాంతం రద్దు చేయడం జరుగుతుందన్నారు. మితిమీరిన వేగంతో, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినా, సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించినా చట్టప్రకారం వారి పై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చే సమయంలో వారి వయసుకు తగ్గట్లుగా వారితో మెలగడం మంచిదని, మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు జరిగితే ఆ ప్రమాదాలకు కారణమైన మైనర్ల తల్లిదండ్రులు, వాహన యజమానులపై పూర్తి చర్యలు తీసుకోబడతాయన్నారు. రహదారి ప్రమాదాలను అరికట్టి, ప్రజలందరూ సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరాలనే, ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని ఎస్సై యయాతిరాజు విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే బిఆర్ఎస్ లక్ష్యం

**-భద్రాచల పట్టణంలో అసంపూర్తిగా ఉన్న సమస్యల పట్ల బిఆర్ఎస్ పోరాటమే..**
**-స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ సైన్యం అలర్ట్ గా ఉండాలి.**
**-పార్టీ కార్యాలయంలో గులాబీ జెండా ఎగురవేసిన బి ఆర్ఎస్ జిల్లా నేత రావులపల్లి..**



**భద్రాచలం ఆర్సి,సూర్య(మేజర్న్యూస్)-** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బి ఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని ఆ పార్టీ భద్రాద్రి జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. భద్రాచలం పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా సమిష్టముగా పనిచేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఉన్న బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ భద్రాచలం మండల కన్వీనర్ అకోజ్ సునీల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రావులపల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద గులాబీ జెండాను రావులపల్లి చేతుల మీదుగా ఎగరవేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రెండుఏ%శీ%ఢ్ల పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. కెసిఆర్ విజన్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి టిఆర్ఎస్ పార్టీ ని స్థాపించి అనేక పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ గొప్ప పరిపాలనాధ్యక్షుడని ఆయన పేర్కొన్నారు. ఉద్యమా సారధి తొలి సీఎంగా బాధ్యతలు చేపట్టడం తెలంగాణ వేగంగా అభివృద్ధి జరిగిందని తెలిపారు. పదేళ్లల్లో జరిగిన అభివృద్ధి కేసీఆర్ దూర దృష్టికి నిదర్శనమ ని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలన గాడి తప్పిందని అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారని, కాంగ్రెస్ పాలనకు చరమ గీతం పాడేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టంగా సైనికుల్లా పనిచేయాలని కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని ఆయన సూచించారు. భద్రాచలం పట్టణంలో అసంతృప్తిగా ఉన్న ప్రజా సమస్యల పట్లపార్టీ పోరాటానికి సిద్ధంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు, అర్హులైన పేదల కు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కోసం కాంగ్రెస్ ఇచ్చిన హామీలను సైతం ప్రజల మధ్యకు తీసుకువెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న డ్రామాను ఎండగట్టే పనిలో ప్రజలతో కలసి నిలదీయాలని సూచించారు. కాంగ్రెస్ పాలన గుర్తించిన రాష్ట్ర ప్రజలు మరొకసారి కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, అయినాల రామకృష్ణ, రావూరి రవి కిరణ్, కొలిపాక శివ, పసుపులేటి రమేష్, బాడిస నాగరాజు, బాసిపోయిన మోహన్ రావు,కల్లూరి శ్రీరాములు, అంబటి కర్ర కృష్ణ, మురాల డానియల్ ప్రదీప్, జక్కం గోపి, గొల్ల మన్మధరావు,ముత్యాల దినేష్ బాబు, మహిళా విభాగం నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, రవి కుమారి, తెల్లం కామేశ్వరి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజల భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజల భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు. ఇతర సమస్యల పై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్‌లో తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# గిరిజన దర్బార్‌కి అధికారులు సకాలంలో రావాలి

**భద్రాచలం ఐటిడిఏ పిఓపి రాహుల్**



భద్రాచలం ఆర్సి, సూర్య(మేజర్ న్యూస్)- భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని పిఓ బి,రాహుల్ ఆదేశించారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో షుగర్ వ్యాధి నిర్ధారణ శిబిరం



భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్న్యూస్)-భద్రాచలం పట్టణంలో కేసిర్ కాలనీలోని డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో కాలనీ వాసులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగర్ పరీక్షలు నిర్ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి షుగరు వ్యాధి ఉన్న వారికి లేనటువంటి వారికి సైతం షుగర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. షుగర్ ఇప్పటివరకు లేదు అనుకోని ఉన్న ఐదుగురు వ్యక్తులకి ఈ కేంద్రంలో షుగర్ నిర్ధారణ చేసి తదుపరి పరీక్షలు జాగ్రత్తలు చెప్పటం జరిగినది. ఈ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన షుగర్ వ్యాధి పై అవగాహన కార్యక్రమంలో 70 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ప్రోగ్రాం కోఆర్డినేటర్ తెలిపారు. ప్రగతి దయాగ్నస్టిక్స్ సిబ్బంది, స్థానికంగా ఆవుల సుబ్బారావు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ భద్రాచలం కార్యదర్శి సిద్ధారెడ్డి లయన్స్ సభ్యులు సోమరౌతు శ్రీనివాస్, హరిచ్చంద్ర నాయక్, పరిమి సోమశేఖర్, జిందా, నరసింహ చారి పాల్గొన్నారు.

# ఏ.ఎం.సీ కాలనీ శివారులో డ్రైను నిర్మాణానికి నిధులు కేటాయించాలి

-డ్రైనేజీ నీటితో ముంపుకు గురైన ద్వారకా నగర్ లోని ఇండ్లు..
-పేదల నివాస ప్రాంతాల పట్ల గ్రామపంచాయతీ అధికారులు వివక్షత వీడాలి..
-డ్రైనేజీ వ్యవస్థ పై సమగ్ర ప్రణాళిక రూపొందించాలి..
-13వ వార్డులో సిపిఎం పాదయాత్రలో వెలుగులోకి వచ్చిన నిజాలు..




భద్రాచలం ఆర్‌సి, సూర్య(మేజర్ న్యూస్)- భద్రాచలం పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ పై గ్రామపంచాయతీకి సమగ్రమైన ప్రాణాళిక లేదని,సమగ్ర ప్రణాళిక రూపొందించాలని,పేదలు నివసించే కాలనీల పట్ల గ్రామపంచాయతీ అధికారులు నిధులు కేటాయించకుండా వివక్షత చూపుతున్నారని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి విమర్శించారు. సిపిఎం పార్టీ మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా సమస్యలపై అధ్యయనం చేస్తూ నిర్వహిస్తున్న పాదయాత్ర సందర్భంగా అనేక సమస్యలను ప్రజలు పాదయాత్ర బృందం దృష్టికి తీసుకువచ్చారన్నారు. 13 వ వార్డులోని ద్వారకా నగర్‌లోని ఎమ్మెల్యే ఇంటి వెనుక వీధిలో చిన్న వర్షానికే డ్రైనేజీ పొంగి ఇండ్లు ముంపుకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పాదయాత్ర బృందానికి బాధితులు తెలిపారని,కుర్రాజులగుట్ట పాల కేంద్రంలో ఉన్న పురాతన వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూడుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని చుట్టూ



నివాసం ఉంటున్న ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారన్నారు. ఏఎంసీ కాలనీ శివారులో ప్రమాదకరంగా ఉన్న డ్రైను నిర్మాణానికి తక్షణమే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.పేదల నివాసం ఉంటున్న ప్రాంతాలకు గ్రామపంచాయతీ నుండి నిధులు కేటాయించడంలో వివక్షత చూపుతున్నారని ఇది సరైనది కాదని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ పట్ల సమగ్రమైన ప్రణాళిక అధికారులకు లేదని తక్షణమే సమగ్రమైన ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. 13వ వార్డు పరిధిలో కొనసాగిన పాదయాత్రలో జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్ ఉస్తేలా జ్యోతి, కోరాడ శ్రీనివాస్, జీవనజ్యోతి, అజయ్ కుమార్, కనకశ్రీ, శాఖ కార్యదర్శులు కాపుల దుర్గారావు, కాకా రమణ, జి. నాగలక్ష్మి, సీత, గోవర్ధన ఝాన్సీ, గిరిజన సంఘం నాయకులు కుంజా విజయ సోయం జోగారావు, సున్నం ప్రవీణ్, ఐద్వా నాయకులు వై పూర్ణిమ, గౌతమి, సిహెచ్ వెంకటరమణ, రమాదేవి,అల్లాడ సత్యవతి,సీత, డివైఎఫ్ఐ నాయకులు డి. సతీష్ కుమార్,ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

**-సిఐటీయు జిల్లా నాయకులు సత్ర పల్లి**

మణుగూరు ఆర్‌సి,సూర్య(మేజర్ న్యూస్)- మధ్యాహ్నం భోజనం వర్కర్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సిఐటీయు జిల్లా నాయకులు సత్ర పల్లి సాంబశివరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్నం భోజనం వర్కర్ల సమస్యలు రోజురోజుకు పేరుకుపోతున్నాయని నెలలు గడుస్తున్న జీతాలు,వంట బిల్లులు నేటికి విడుదల కాలేదన్నారు. కార్మికులు కిరాణా షాపుల దగ్గర అప్పులు చేస్తూ



సరుకులు తీసుకొస్తూ పిల్లలకి వడ్డిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వారి బిల్లులు పట్ల గాని, వారి జీతాల విషయంలో గాని స్పందించట్లేదన్నారు. తక్షణమే పెండింగ్ జీతాలు బిల్లులు విడుదల చేయాలని వారికి వంట చేసే సమయంలో పొగ వల్ల మరియు కంటిచూపు ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నారని ప్రభుత్వం ఇన్సూరెన్స్, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. సిఐటియు సీనియర్ నాయకులు కొడిశాల రాములు మాట్లాడుతూ 40 సంవత్సరాల తర్వాత సిఐటియు జిల్లా మహాసభలు మణుగూరు పట్టణంలో జరుగుతున్నాయని ఈ మహాసభలకు పట్టణ ప్రజలు, కార్మికులు అందరూ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో మధ్యాహ్నం భోజనం వర్కర్ నాయకురాలు డి రమాదేవి, ఎం మునెమ్మ,కే సరిత, సిహెచ్ విజయ, కృష్ణవేణి,లలిత, నాగరత్నం, మణి,చంద్రమ్మ. పుష్ప, జి సీత, తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి రేసులో వరలక్ష్మి

**ఒక్క అవకాశం ఇవ్వాలని అధిష్టానానికి వినతి**



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్‌న్యూస్)- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల రేసులో మణుగూరు ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు భోగినేని వరలక్ష్మి కూడా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తినేని సుబ్బయ్య గాంధీ మనవరాలుగా, భోగినేని మందేశ్వరరావు కుమార్తెగా పినపాక నియోజకవర్గ ప్రజలకు సుపరిచితురాలు. గతంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారిగా పని చేశారు.ప్రస్తుతం ఎన్‌సిడబ్ల్యుసి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. కోవిడ్ సమయంలో అనేక మందికి సహాయం చేసారు. జోడోయాత్రలో భాగంగా రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చిన సందర్భంలో ఆయనను కలిసి పినపాక, భద్రాచలం నియోజకవర్గాల గురించి వివరించారు. అన్నిఅర్హతలు ఉన్న తమకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.




# ఈనెల 28న ఉచిత వృత్తిశిక్షణ కోర్సుల ట్రైనర్లకు ముఖాముఖి



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్‌న్యూస్) – సింగరేణి ఇల్లందు సేవాసమితి వారి ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికిగాను టైలరింగ్, మగ్గం, బ్యూటిషన్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు ఉచిత వృత్తిశిక్షణ కోర్సులు నేర్పించుటకు ట్రైనర్లకు ఈనెల 28వ తేదీ మంగళవారం నాడు మద్యాహ్నం 3గంటలకు ఇంటర్వ్యూ పద్ధతిలో ఎంపిక చేయబడుననీ ఇల్లందు జీఎం కృష్ణయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలకు వచ్చేటప్పుడు ట్రైనర్స్, కోర్సులకు సంభందిచిన అనుభవ సర్టిఫికేట్లను, తమతమ రికార్డులను తీసుకొనిరావాలని స్పష్టం చేశారు.

# మండలంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణలు








మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- బిఆర్ఎస్ పార్టీ జిలా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు మండలంలోని సాంబాయిగూడెం, రామానుజవరం, సుందరయ్య నగర్, చేపల మార్కెట్, సమితి సింగారం ఇలా అనేక గ్రామాలు, ప్రాంతాల్లో బిఆర్ఎస్ జెండాలను ఎగుర వేశారు.స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేసేందుకు అందరూ సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# బుగ్గలో గులాబీ జెండా ఎగురవేసిన బీఆర్ఎస్ శ్రేణులు



మణుగూరు ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్)-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు పూర్తి ఆటవీప్రాంతంలో ఉండే బుగ్గ గిరిజన గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాను ఎగురవేశారు. అక్కడి పార్టీలో పనిచేసే వారు గులాబీ జెండాను ఎగురవేసి తమ అభిమానాన్ని చాటుతూ మురిసిపోయారు.కార్యక్రమంలో వజ్జా వెంకటేశ్వర్లు, పోలేబొయిన నాగేశ్వరరావు, కొమరం చంద్రమ్మ, కొమరం ఈశ్వరి, కొమరం ముత్తయ్య, కొమరం సత్యం,తాటి ముత్తయ్య, తాటి చిన్నక్క, వజ్జా సారయ్య లు పాల్గొన్నారు.

# ఆదివాసీల సాగులో ఉన్న పోడు భూములన్నిటికీ పట్టాలు ఇవ్వాలి

**-ఫారెస్ట్ అధికారులు పంటచేలను ధ్వంసం చేయడాన్ని ఆపాలి**
**-నవంబర్ 17న పాల్వంచలో జరుగు ర్యాలీ, సదస్సును విజయవంతం చేయండి**
**-తెలంగాణ రైతు కూలీ సంఘం (ఏఐకేఎంకేఎస్) రాష్ట్ర నాయకులు మోర రవి**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - ఆదివాసుల సాగులో ఉండి, సర్వే చేసిన పోడు భూములకు అన్నిటికీ పట్టాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారులు పంటచేలను ధ్వంసం చేయడాన్ని ఆపాలని, ఆదివాసి గ్రామాల సమగ్ర అభివృద్ధిని కోరుతూ.. నవంబరు 17న పాల్వంచలో జరిగే ర్యాలీ సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం(ఏఐకేఎంకేఎస్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోర రవి పిలుపునిచ్చారు.ఆదివారం పాల్వంచ పట్టణంలోని నటరాజ్ సెంటర్‌లో తెలంగాణ రైతు కూలి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ, సదస్సుకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ రైతు కూలీ సంఘం (ఏఐకేఎంకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి డి పున్నంచంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మోర రవి మాట్లాడుతూ తరతరాలుగా అడవి జీవనాధారంగా మనుగడ సాగించిన ఆదివాసులకు భూమిపై హక్కులు కల్పించకపోవడం పాలకుల నిర్లక్ష్యమేనని, దేశంలో అనేక షెడ్యూల్ ఆదివాసి చట్టాలు ఉన్నప్పటికీ అవి అమలు కావడం లేదన్నారు. గత పాలకులు పోడు భూముల సమస్యను పాక్షికంగా పరిష్కరించారు తప్ప శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. ఏజెన్సీలో ఫారెస్ట్ అధికారులు ఆదివాసుల సాగులో ఉన్న పోడు భూముల్లో పంటలను ధ్వంసం చేస్తూ, ఆదివాసి గ్రామాల్లో రోడ్లు, కరెంటు, మంచినీరు, ఇతర మౌలిక సమస్యల విషయంలో అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. పోడు భూముల సమస్య పట్ల పాలకుల ద్వంద్వ విధానాల వల్ల ఫారెస్ట్ అధికారులకు, పోడు సాగుదారులైన ఆదివాసీలకు మధ్య ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఎన్నికల సందర్భంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆదివాసుల సాగులో ఉన్న సర్వే చేసిన పోడు భూములన్నిటికీ పట్టాలు ఇవ్వాలని, ఆదివాసీ గ్రామాల సమగ్ర అభివృద్ధిని కోరుతూ.. తెలంగాణ రైతు కూలీ సంఘం (ఏఐకేఎంకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 17న పాల్వంచలో జరుప తలపెట్టిన ర్యాలీ, సదస్సును విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి డి పున్నంచంద్, జిల్లా ఉపాధ్యక్షులు కుంజ వెంకటేశ్వర్లు, సోడి రామకృష్ణ, బండ రాంబాబు, బాలు, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుంజ సోమక్క, తోలెం మమత, కనితి వెంకటమ్మ, సూరమ్మ, రామక్క, ధనమ్మ, వజ్జ నాగమణి, కొమరం ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన







**-అంబేద్కర్ సెంటర్ నుండి భారీ ర్యాలీ**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- మండలంలోని సాంఘిక సంక్షేమ శాఖ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళలు ఎదుర్కొంటున్న రొమ్ము క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బసవతారక ఎండో అమెరికన్ హాస్పిటల్, హైదరాబాద్ వారి సహకారంతో కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన హాస్పిటల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రవిశంకర్ మహిళల్లో అధికంగా కనిపిస్తున్న వివిధ రకాల క్యాన్సర్ల గురించి వివరించి, రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడం, పరీక్షల ప్రాధాన్యం, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.సదస్సు అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, తిరిగి అంబేద్కర్ సెంటర్ వద్ద మానవ హారం ద్వారా సామాజిక చైతన్యాన్ని ప్రదర్శించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ చైర్మన్ గూడూరు సత్యనారాయణ, జగదీష్, హాస్పిటల్ ఏజీఎం లక్ష్మయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, డాక్టర్ విజయలక్ష్మి (గైనకాలజిస్ట్), పాల్వంచ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ లక్ష్మీప్రసన్న, కనగాల అనంత రాములు, ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్, వాలంటీర్లు రమేష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు..



**-అధిక సంఖ్యలో పాల్గొన్న గ్యాస్ వినియోగదారులు.**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని ఆర్లపెంట గ్రామంలో శ్రీ సాయి భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో భారత్ గ్యాస్ వినియోగంపై అవగాహన సదస్సు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా భారత్ గ్యాస్ డిపార్ట్మెంట్ సభ్యులు మేకల ఉపేంద్ర మాట్లాడుతూ భారత్ గ్యాస్ వినియోగదారులందరూ సకాలంలో ఈ కేవైసీ చేయించుకోవాలని కోరారు. ఈ క్రమంలోనే బీపీసీఎల్ వారు సూచించిన ఐఎస్ఐ మార్కు గల సురక్ష పైపులనే వాడాలని సూచించారు. గ్యాస్ లీక్ అవుతుందని అనుమానం తలెత్తినప్పుడు వినియోగదారులు సొంత ప్రయోగాలు చేయకుండా సంబంధిత డిస్ట్రిబ్యూటర్ కార్యాలయానికి సమాచారం అందించాలని లేదా 196 టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫోన్ ద్వారా తెలియజేయాలని కోరారు. ఈ దిశలోనే వినియోగదారులు గ్యాస్ ఇంధనాన్ని పొదుపు చేసే మెళుకువలను తెలిపారు. బీపీసీఎల్ వారి ఆదేశాల మేరకు సకాలంలో కేవైసీ నమోదు చేయించుకొని వారి గ్యాస్ సరఫరాను నిలిపివేయబడుతుందని ఆయన తెలిపారు అంతేకాకుండా శ్రీ సాయి భారత్ గ్యాస్ వారి ఆధ్వర్యంలో వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్యాస్ ను సకాలంలో వినియోగదారులకు అందించడమే ప్రధాన లక్ష్యంగా యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించిందని వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే సంబంధిత సిబ్బందికి తెలియపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ గ్యాస్ సిబ్బంది చాంద్ పాషా, వాసు బోయిన నాగేశ్వరరావు, ఇల సారపు మహేష్,తో పాటు అధిక సంఖ్యలో గ్యాస్ వినియోగదారులు పాల్గొన్నారు.

# గుమ్మడి నర్సయ్య ని మర్యాదపూర్వకంగా కలిసిన అరేం ప్రశాంత్



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణపరిధిలో జిఎస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్ ఆదివారం మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ భవిష్యత్తు రాజకీయ తరాలకు ఆదర్శమైన నాయకుడు గుమ్మడి నరసయ్య అని అయన జీవిత చరిత్ర సినిమా రూపంలో నిర్మించడం చాలా గొప్ప విషయమన్నారు.నిర్మాత ఎన్. సురేష్ రెడ్డి (ప్రవళిక ఆర్ట్ క్రియేషన్స్), డైరెక్టర్ పరమేశ్వర్ హివ్రాలా, హిరో శివ రాజ్ కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నా జిఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకా శివశంకర్ ప్రసాద్,కోరేం రమేష్, తదితలు ఉన్నారు.

# పాల్వంచ పోలీసులు వాహన తనిఖీలు



పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్) -భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు డిఎస్పీ సతీష్ కుమార్, సిఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పాల్వంచ టౌన్ పోలీస్ అధికారులు కేఎస్ఎం బంక్ దగ్గర వాహన తనిఖీలు చేపట్టారు.ఈ వాహన తనిఖీలలో మాదకద్రవ్యాలు గంజాయి అక్రమ రవాణా పై తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో పాల్వంచ ఎస్ఐ సుమన్, జీవన్ రాజ్, కళ్యాణి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శతాబ్ది ఉత్సవాలకు భారీగా తరలిరండి



ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)-సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలకు నియోజకవర్గంలో భారీగా తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ అన్నారు. ఆదివారం ఇల్లందు మండలంలోని 21 ఏరియాలో గడప గడపకు సిపిఐ కార్యక్రమంలో ప్రచారాన్ని విస్తృతం చేసి, విరాళాల సేకర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ పేద గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభకు మండలం నుండి భారీ సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బంధం నాగయ్య, మండల పట్టణ కార్యదర్శులు బొప్పిశెట్టి సత్యనారాయణ, బాస శ్రీనివాస్, గుడిపల్లి భాస్కర్, మంచాల వెంకటేశ్వర్లు గుగులోత్ కృష్ణ, వడ్ల శీను,బసి పాక రవి, రాందాస్, తాండ్ర లక్ష్మీనారాయణ, ఆలెం రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రుగొండ మండలంలో బిఆర్ఎస్ జండాల ఆవిష్కరణ కార్యక్రమం

**- గ్రామ గ్రామాన జెండాలు ఎగిరేసిన బిఆర్ఎస్ నాయకులు**
**- స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం**



**చంద్రుగొండ,సూర్య (మేజర్‌న్యూస్)**–చంద్రుగొండ మండలంలో స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దారా వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. చంద్రుగొండ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, మద్దుకూరు గ్రామంలో గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ ఆధ్వర్యంలో గ్రామశాఖ అధ్యక్షుడు పత్తిపాక వెంకటేశ్వర్లు, పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ పార్టీ కార్యకర్తలను ఉత్తేజపరిచేందుకు, పార్టీ ఉనికిని తెలియజేసేందుకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను, అమలు కాని హామీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వారి మోసాలను ఎండగట్టి, బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాలు కైవసం చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు, కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరుకుల్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, చీదెళ్ల పవన్ కుమార్, మండల ఉపాధ్యక్షులు ఉన్నం నాగరాజు, సత్తి నాగేశ్వరరావు, ఎస్టీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు పాండ్ల అంజన్ రావు, కేలోతు శ్రీనివాస్ నాయక్, చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు సుర వెంకటేశ్వర్లు, మండల రైతు సమన్వయ సమితి మాజీ సభ్యులు నరుకుల్ల వాసు, మండల యువజన ప్రధాన కార్యదర్శి పోశం హనుమంతురావు, మల్లెం వెంకటేశ్వర్లు, జానపాటి అనిల్, తాళ్ల వెంకటరత్నం, బడికల శ్రావణ్, కొడెం రాంబాబు, పోట్రూ అప్పారావు, పోట్రు వీరబాబు, పోట్రూ బాలకృష్ణ, కాంపాటి అశోక్, శ్రీకాంత్, అన్వేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# సమస్యలకు నిలయాలుగా గ్రామాలు

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ**





**భద్రాచల ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)**– సిపిఎం పెద్దనల్లబెల్లి శాఖ ఆధ్వర్యంలో మాస్‌లైన్‌లో భాగంగా గ్రామంల్లో పర్యటించి సమస్యలను గుర్తించడం జరిగిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడారు. ఎక్కడ చూసినా గ్రామాలు సమస్యలకు నిలయాలుగా మారాయని, అధిక వర్షాల వల్ల గ్రామాలు బురదమయం అయి నీళ్లు నిలువ ఉండి దోమలు పెరుగుతున్న ఇంతవరకు బ్లీచింగ్ చల్లిన పరిస్థితి లేకపోవడం శోచనీయమన్నారు. గ్రామంలో మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో మంచినీళ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. మిషన్ భగీరథ పైపు నుంచి నీళ్ళు లీక్ అవుతూ పోతున్నాయని, అధికారుల స్పందన కరువైందని వెంటనే అధికారుల నిర్లక్ష్యం విడనాడాలని గ్రామాల అభివృద్ధి కోసం పనిచేయాలని డిమాండ్ చేశారు. ప్రజల దాహానికి గుక్కెడు మంచినీరు దొరకక ప్రజల అల్లాడుతున్నారని, అధికారులు ప్రజలు ప్రజల బాధలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు లీకేజ్ వల్ల ట్యాంక్ చుట్టూ మురుగు ప్రాంతంగా తయారయ్యి ట్యాంకు పక్కన నివాసం ఉండే ప్రజలు అనారోగ్య సమస్యలకు కారణమయ్యే వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ట్యాంకును శుభ్రం చేపించి మిషన్ భగీరథ నీరు అందరికీ అందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. మోటర్లు పాడైన ఎవరు పట్టించుకోవటం లేదని విమర్శించారు. అలాగే పంచాయతీలో ఎక్కడా కూడా ఒక వీధిలైటు వెలిగే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో యాకూబ్ రెడ్డి, కొన్నే రాములు, పర్సిక నరసింహారావు, రామ్మూర్తి, విజయలక్ష్మి, సుజాత, మట్ట లక్ష్మి, మట్ట సత్యవతి, కనితి నాగమణి, మడకం చిలక రాజు, కనితి ఆదినారాయణ, మడకం పుష్ప,మడకం వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)**–తుఫాను వలన పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, తడిసిన మొక్కజొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు భుక్య హర్జా, గుగులోత్ రామచంద్ లు ప్రభుత్వాన్ని ఆదివారం డిమాండ్ చేశారు. తుఫాను వల్ల తడిసిన మొక్కజొన్న, పత్తి పంటలను ఎర్రాయిగూడెం, పెట్రాంచలక, మొక్కంపాడు, మంగలితండ గ్రామాలలో పరిశీలించారు. అనంతం ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో ముద్రించిన, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అరుగాలం కష్టపడి ,చేతికొచ్చిన పంటను ,మిల్లులతో పట్టించి ,రోడ్డుపైన పోసిన ,మొక్కజొన్నలు, అకాలంగా కురిసిన తుఫాను వల్ల, తడిసి ముద్దయి మొలకెత్తయన్నారు. దీనితో రైతులు గుండె పగిలి తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి కొనుగోలు ఏ నిబంధనలు లేకుండా, సిసిఐ. కేంద్రాలద్వారా కొనుగోలు చేయాలన్నారు. ఒకవైపు పాలకుల నిర్లక్ష్యం, మరొకవైపు ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, అధికారులతో సర్వేలు నిర్వహించాలని, తడిసిన మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని, మద్దతు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భుక్యా కీర్య, రామకోటి, లింబా, ధారావత్ బిక్యా, జాతోతు మంగిలాల్ ,భూక్యా చంద్రు, దేవ, ఆంగోత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

# జిపిఎస్ తిప్పనపల్లి పాఠశాలలో సమస్యలు పరిష్కారం చేయండి

**-ఎమ్మెల్యేను కోరిన ప్రధాన ఉపాధ్యాయుడు వీరన్న**



చంద్రుగొండ,సూర్య (మేజర్‌న్యూస్)– చంద్రుగొండ మండలం తిప్పనపల్లి తండా జిపిఎస్ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ను ఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇస్లావత్ వీరన్న దమ్మపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు వివరించారు. ముఖ్యంగా పాఠశాలకు ప్రహరీ గోడ, లేకపోవడంతో విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని వివరించారు. అలాగే పాఠశాలలో మౌలిక వసతులు గురించి వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పాఠశాలలో ఉన్న సమస్యలను వెంటనే అంచనావేసి తనకు నివేదిక సమర్పించాలని కోరారు. సమస్యను సానుకూలంగా విని వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –మండలపరిధిలోని నెల్లిపాక లో శ్రీరామ కాటన్ జిన్నింగ్ మిల్లులో ఆదివారం సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను చెల్లించాలని, అదేవిధంగా దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఆయన అన్నారు. ప్రకృతి వైపరీతల వల్ల రైతులు సరైన దిగుబడి లేక వారికి తగిన నష్టం జరిగిందని. సీసీ కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సహకరించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేను యాజమాన్యం బిక్షమయ్య, రామకృష్ణ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెటింగ్ చైర్మన్ తెల్లం సీతామహాలక్ష్మి, మార్కెటింగ్ డిఎం నరేందర్, ఏడిఈ తాతారావు, సెక్రెటరీ సంజీవరావు, ఇంచార్జ్ ఏవో చటర్జీ, రైతులు ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.



# ఓట్ చోరి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**-ఓట్ చోరిని వ్యతిరేకిస్తూ సంతకాలు చేసిన మహిళామణులు**
**- ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపికి బుద్ధి చెప్పాలి**
**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగిస్తూ ప్రజాస్వేచ్ఛ, హక్కులను హరిస్తూ ఓటు లేనివారిని కుడా ఉన్నట్లుగా సృష్టించి దుష్టపరిపాలన కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆరోపించారు.ఈ నేపథ్యంలో సమగ్ర ఆధారాలతో పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్‌గాంధీ ఓట్ చోరీ బహిర్గతం చేసిన తరుణంలో ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు ఓట్ చోరిని వ్యతిరేకిస్తూ ప్రజలతో సంతకాల సేకరణను ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా హాజరై వార్డుకు చెందిన మహిళా సోదరీమణులతో ఓట్ చోరీ కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ సంతకాలు సేకరించారు. ఓట్ చోరీ చేసి అక్రమ మార్గంలో గద్దెనెక్కిన భాజపాకు ప్రజలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయమని ఎమ్మెల్యే కోరం జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పులి సైదులు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, టౌన్ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్, నాయకులు మాడుగుల సాంబమూర్తి, చిల్ల శ్రీనివాసరావు, మండల మాజీ వైస్ ఎంపిపి మండలరాము, మల్లేల డేవిడ్, మేకల శ్యామ్, మహబూబ్, ఇమామ్,టౌన్ మహిళ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, సలీం, రామక్రిష్ణ, మల్లిశ్వరి, యాకుబ్, కమలాకర్, తుపాకుల సైదులు, నాగరాజు, శంకర్, సత్యనారాయణ, మేకల శ్రీనివాస్, పద్మ, బిల్లాకంటి పద్మ, మేకల రమేష్, ఆవునూరు గణేష్, పోటు వెంకన్న, నీలకంఠం వెంకటేశ్వర్లు, సునీల్, ప్రదీప్, కొండపల్లి సంపత్, కొండూరి పద్మ, వార్డ్ నాయకులు గిరి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

**–టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగరాంబాబు**



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– 2010కి ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2010కి ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులు ఆకాలంలోని నియామకాల ప్రకారం అర్హతలను సాధించి సేవలో చేరారు.వారు దశాబ్దాలుగా విద్యారంగంలో తమ ప్రతిభ, అనుభవం, నిబద్ధతతో సేవలందిస్తున్నారు.ఇలాంటి ఉపాధ్యాయులను తిరిగి టీచర్ ఎలిజి బిలిటి టెస్ట్ టెట్ రాయమని నిర్బంధించడం అన్యాయమే కాక. వారి సుదీర్ఘ సేవలను అవమానపరచడమే అవుతుందని విద్యాహక్కు చట్టం లోని 23(2)ను సవరించి టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# డిసెంబర్ 26న జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**-మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి పిలుపు**
**-ఇంటింటి ప్రచారం, నిధి సేకరణ**



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలో బాబు క్యాంపులో గల సిపిఐ కార్యాలయం రజబ్ ఆలీ భవనములో ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు , మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 26న పార్టీ నేతృతంలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శతాబ్ద కాలం పేద ప్రజలు, కార్మిక కర్షిక వర్గాల పోరాటాల చరిత్ర సిపిఐ పార్టీది అని, భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం, ఎన్నో ప్రజా ఉద్యమాల నిర్మాణంలో ఎందరో ప్రాణాలు కోల్పోయారని అమరవీరుల త్యాగాల పునాదులపై నిర్మించిన వందేళ్ళ రాజకీయ ప్రస్తావనం కొనసాగించిందన్నారు .ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పార్టీ జాతీయ కార్యదర్శి డి. రాజా తోపాటు, వివిధ దేశాల నుండి 40 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని అయన అన్నారు.బహిరంగ సభకు ఇంటింటి ప్రచారంతో పాటు నిధి సేకరించాలని ఆయన నాయకులకు సూచిస్తూ, భారీ బహిరంగ సభకు చుంచుపల్లి మండలం నుండి భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పలువురు పార్టీలో జాయిన్ అయ్యారు. వారిని మండల కమిటీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తూ పార్టీ కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులతో పాటు వివిధ గ్రామ శాఖ సభ్యులు పాల్గొన్నారు.



# గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ అయిలూరి కృష్ణారెడ్డి, గుంపెనలో మాజీ వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లిరామారావు, పెద్దిరెడ్డిగూడెం, నర్సాపురం, అబ్బుగూడెం, పంచాయతీలలో బిఆర్ఎస్ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర పార్టీ జిల్లా పార్టీ, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశానుసారం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో పార్టీ జెండాను ఎగరవేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న ఎన్నికల ఇచ్చిన ఆరు గారంటీల్లోని 420 హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని, కెసిఆర్ హయాంలో పల్లెలు పట్టణాలు స్వచ్ఛతకు మారుపేరుగా ఉండేవని,ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు అపరిశుభ్రతతో పేరుకుపోయాన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు నిదర్శనంగా పార్టీ ఆదేశానుసారం గ్రామాల్లో పార్టీ జెండాలని ఎగరవేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దుకూరి నరసింహారావు కుమార్తె నిశ్చితార్థ వేడుక స్థానిక యల్లంకి గార్డెన్‌లో ఆదివారం జరిగింది.ఈ వేడుకకు వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. వేడుకలో పాల్గొని కాబోయే దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలొ వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,మండల కాంగ్రెస్ నాయకులు యల్లంకి చిన్న నాగేశ్వరావు, నర్వినేని పుల్లారావు, పురస్తపురపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో బిఆర్ఎస్ జెండా విస్కరణలు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు,టేకులపల్లి మండలంలోని 36 గ్రామా పంచాయతీల్లో జెండా ఆవిష్కరణలు చేసినట్లు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష ,కార్యదర్శులు. బొమ్మెర్ల. వరప్రసాద్ గౌడ్ ,బోడ .బాలునాయక్ లు తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షులు. రేగ కాంతారావు, ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు బానోతు. హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు జండా ఆవిష్కరణలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మండల పార్టీ ఆధ్వర్యంలో టేకులపల్లి లో జెండా ఆవిష్కరణ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో అప్పారావు, బాలకృష్ణ, టి.రవి,భూక్యా లాలూ నాయక్, బానోతు రామ నాయక్, రేణుక, లక్పతి, భిక్షం,బోడ రమేష్,బి.ప్రసాద్,కె. రామ్ కుమార్, మూడు. రాజ్ కుమార్ , హుస్సేన్, బాలు,బానోతు. బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# మంగీలాల్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ ను వైరా నియోజవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదివారం పరామర్శించారు.మంగీలాల్ నాయక్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనానికి ప్రమాదం సంభవించడంతో స్వల్ప గాయాలయ్యాయి.సమాచారం తెలిసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గంగారం తండాలోని మంగీలాల్ నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలొ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచర్ల హరీష్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరి సుమంత్, వేల్పుల నరసింహారావు, లకావత్ లచ్చునాయక్, ఆర్కె నాయుడు, కొరసా రమేష్, మల్కం వీరభద్రం, ఉసికెల రమేష్, మెంతుల కృష్ణ,ఎన్మార్ నాయకులు మేడా ధర్మారావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# జనక్ ప్రసాద్ కుమారుని వివాహ వేడుకకు హాజరైన రజాక్,ఐఎన్టీయుసి బృందం





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్) –** ఐఎన్టీయుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, బీనాదేవి దంపతుల కనిష్ఠ పుత్రుడు అనుదీప్ వివాహం ప్రియాంకతో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఆర్ ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ వివాహ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డీ రజాక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్‌ల లోని ఐఎన్టీయుసి నాయకులు సెంట్రల్ కమిటీ మెంబర్స్, బ్రాంచి కమిటీ మెంబర్స్, ట్రెజరర్, ఆర్గనైజింగ్ సెక్రటరీస్, ఫిట్ సెక్రటరీలు, ఆల్ కమిటీ మెంబర్స్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ వారి వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ వేడుకల్లో, అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య, జీదుల రాజేశ్వరావు, తీగల క్రాంతి కుమార్, సైమన్, మల్లారపు కొమరయ్య, కాసర్ల సమ్మయ్య, రామారావు, చిలక రాజయ్య, మల్లికార్జున్,డి.శంకర్ బాబు, వై శంకర్రావు, భానుకమల్, లెనిన్, రఫి, వెంకటస్వామి, సాంబశివరావు, కోలుగూరి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, నవీన్, శ్రీనివాస్, క్రాంతికుమార్,పవన్, రాజయ్య, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన సత్తుపల్లి మెగా జాబ్ మేళా

**– 4,611 మందికి ఉద్యోగాలు**





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– కార్పొరేట్ సామాజిక బాధ్యతలు భాగంగా నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా ను కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించడం జరిగింది.సత్తుపల్లి లోని రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, విశిష్ట అతిథులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి, సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈ %డ%ఎం) టి. తిరుమల రావు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు పాల్గొన్నారు.ముందుగా ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలను వెలిగించి అనంతరం ముఖ్య అతిథులు విశిష్ట అతిథులు చేతులు మీదుగా సింగరేణి ఆధ్వర్యంలో సత్తుపల్లిలో ఆదివారం అక్టోబర్ 26వ తేదీన నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు విశిష్టత అతిథులతో కలిసి కంపెనీ హెచ్ ఆర్ స్టాల్స్ ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా హాజరైన గౌరవ సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళా ను ఇంత ఘనంగా నిర్వహించుటకు సహకరించిన సింగరేణి సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఈ జాబ్ మేళా నిర్వహణకు సహకరించిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలియజేశారు.అలాగే నిరుద్యోగ యువత కలల సాకారమే తమ ప్రభుత్వ లక్ష్యం అని, యువతకు ఉపాధి చూపించడం కోసం జాబ్ మేళాల నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యోగాల అవకాశాలను కల్పించడం కొరకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల కనుగుణంగా ప్రభుత్వ సంస్థ సింగరేణి సహకారంతో యువతకి ఉపాధి కల్పించేందుకు సత్తుపల్లిలో నిర్వహించిన ఈ జాబ్ మేళా కోసం హైదరాబాదు నుంచి 66 ప్రైవేట్ సంస్థలని ఇక్కడికి రప్పించిన సింగరేణి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.నేటి ఆధునిక కాలంలో యువత ప్రపంచంలో ఏ మూలన ఉద్యోగ అవకాశాలు ఉన్నా సరే వాటిని అందిపుచ్చుకోవాలని, కేవలం స్థానికంగానే ఉపాధి కోసం ప్రయత్నిస్తే అవకాశాలు తక్కువగా ఉంటాయని వారు పేర్కొన్నారు. సింగరేణి సహకారంతో రానున్న రోజుల్లో నగరంలో పలు కీలక మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు .ప్రతి నిరుద్యోగి కూడా తమకు వచ్చిన అవకాశం వినియోగించుకుంటూ అంచెలంచెలుగా ఎదగాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అభిలాషించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి మాట్లాడుతూ ఇంత చక్కగా ఆర్గనైజ్ చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ లకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రిభట్టి విక్రమార్క మల్లు నేతృత్వంలో యువత ఉద్యోగ నియామకాల తో పాటు రాజీవ్ యువ వికాసం మరియు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా నైపుణ్యాల ను పెంపొందిస్తూ, ఉపాధి కల్పనకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) టి. తిరుమలరావు మాట్లాడుతూ ఈ జాబ్ మేళా నిర్వహణను సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం దిశ నిర్దేశాలతో ఈ కార్యక్రమం ను ఇంత చక్కగా నిర్వహించుకుంటున్నామన్నారు.ఈ జాబ్ మేళాను ఉద్యోగం లేని యువతకు సమాజంలో చిన్న చూపు ఉంటుందని, దాన్ని దూరం చేసి వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు జాబ్ మేళాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు .కొత్తగూడెం ఏరియా జిఎంమాట్లాడుతూ ఈ జాబ్ మేళా నిర్వాహణకు ముఖ్య కారణం గౌరవ సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ అడిగిన వెంటనే కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా కేటాయించిన నిధులతో ఈ జాబ్ మేళాను నిర్వహించినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా వలన అనేక కుటుంబాలకు ఆర్థికలాబ్ది చేకూరుతుందని మరి ముఖ్యంగా ఈ జాబ్ మేళాలో ఎటువంటి ప్రీవియస్ ఎక్స్పీరియన్స్ తో పని లేకుండా అందరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామని అలాగే నిరుద్యోగ యువతకు వారి ఆసక్తిని బట్టి వివిధ స్థానిక, సుదూర ప్రాంతాలలో కూడా ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరిగిందన్నారు.మొత్తం 11,500 మంది 72 కంపెనీ ల కొరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోగా ఆఫ్ లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా 2,818 మంది చేసుకొని మొత్తంగా 14,318 మంది నిరుద్యోగ యువత చేసుకోగా అందులో 4,611 మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి ముఖ్య అతిథులు, విశిష్టాథితులు నియామక పత్రాలు అందజేశారు .హైదరాబాద్ కంపెనీలను సత్తుపల్లికి తీసుకువచ్చి తమ పిల్లలకి ఉద్యోగ అవకాశాలు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి యాజమాన్యానికి స్థానికులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జీవి.కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ ఎన్వీఆర్ ప్రహ్లాద్, ఎం.వి. నరసింహారావు, ఇతర సంబంధిత అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–మండలపరిధిలోని గౌతంపూర్ లో రాజశేఖర్–సంధ్య దంపతుల ముద్దుల కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు హాజరయి చిన్నారి జ్వాని ఆశీర్వదించారు. వీరితో పాటుగా ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండీ . కరీం పాషా, సెక్రెటరీ గౌస్ పాషా, లక్ష్మీదేవిపల్లి కాంగ్రెస్ నాయకులు పూనం శ్రీను, ఓబిసి టౌన్ అధ్యక్షులు ఏ .జయ ప్రకాష్, ఓబీసీ నాయకులు వెంకట్ యాదవ్, తెలంగాణ క్రాంతి,శివ తదితరులు పాల్గొన్నారు.

## కొల్లి ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో గ్రంథాలయానికి రైటింగ్ ప్యాడ్స్ అందజేత



కొత్తగూడెంటౌన్,సూర్య(మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు సారథ్యంలో కొల్లి ఫౌండేషన్స్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరి ఆధ్వర్యంలో గ్రంథాలయానికి రైటింగ్ ప్యాడ్స్ అందజేశారు. అనంతరం విద్యార్థుల్ని ఉద్దేశించే మాట్లాడుతూ కష్టపడి చదువుతున్న నిరుపేద కుటుంబాల నుంచి వచ్చి గ్రంథాలయాలను ఉపయోగించుకోవడం చాలా సంతోషకరమని తెలిపారు. తమ కొల్లి ఫౌండేషన్ ద్వారా అభివృద్ధికి తోడ్పడుతానని, ఇలాంటి సహాయాన్ని అందించడం మనసుకు తృప్తిగా ఉందన్నారు.అన్ని దానములో కన్నా విద్యా దానం గొప్పదని ఇంకా ఎన్నో సేవలు అందించి గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి మణి మృదుల, యూత్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీదేవి, పెళ్లి ఈశ్వర్, పాఠకులు పాల్గొన్నారు.

## భాషా చిత్రపటానికి నివాళులర్పించిన పాత్రికేయులు

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – గుండెపోటుతో ఇటీవల మరణించిన మద్యం సిండికెట్ వ్యాపారి షేక్ భాషా(పాషా) చిత్రపటానికి జూలూరుపాడు మండల పాత్రికేయులు నివాళులర్పించారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలంలోని కోడుమూరు గ్రామంలో నిర్వహించిన దశదిన (లిల్లా) కార్యక్రమానికి పాత్రికేయులు మోదుగు ప్రభాకర్,ఆదాం,షేక్ సిద్ధిఖ్ హాజరై భాషా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సంస్మరణ సభలో వారు మాట్లాడుతూ మృదు స్వభావి,నిరాడంబరుడు షేక్ పాషా అకాల మరణం బాధాకరమని పేర్కొన్నారు.వ్యాపార రంగంలో అంచలంచెలుగా ఎదుగుతూ పలువురికి ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఆయన సామాజిక సేవా కార్యక్రమాల్లో తన వంతు సహాయ సహకారాలు అందించి అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మనసున్న వ్యక్తిని కోల్పోవడం అత్యంత బాధాకరమని,పాషా పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

